మన మీ.. వార్త
ప్రతి అక్షరం... ప్రజల కోసం
TGBIL/25/A0512
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
గురువారం
12 నవంబర్ 2026
పేజీలు : 6
@mvaartanews
www.mivaartanews.com

భారతరత్న,భారతదేశ మొట్టమొదటి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ 138 వ జయంతి వేడుకలు.

- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్.
- మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్ర పటానికి పూల మాలలు అలంకరించి, ఘన నివాళులు.

ఖమ్మం నవంబర్ 11 మీ వార్త ప్రతినిధి:



జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతన స్వర్గీయ మౌలానా అబుల్ కలాం ఆజాద్ 138 వ జయంతిని పురస్కరించుకొని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, అర్బన్ జిల్లా కార్పొరేషన్ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, శాసనమండలి మాజీ సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, శాసనసభ మాజీ సభ్యులు కొండబాల కోటేశ్వరరావు, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా, జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న, జిల్లా కాంగ్రెస్ అనుబంధ సంఘ అధ్యక్షులు దొబ్బల సౌజన్య, సయ్యద్ గౌస్, సయ్యద్ ఆసిఫ్ అలీ, రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ కార్యదర్శి యశ్వంత్, జిల్లా కాంగ్రెస్ కమిటీ, కార్పొరేషన్ కమిటీ సభ్యులు శ్రేణులతో కలిసి స్వర్గీయ మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించినారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ స్వర్గీయ మౌలానా అబుల్ కలాం ఆజాద్ ప్రముఖస్వాతంత్ర్య సమరయోధులుగా, భారతదేశపు తొలి విద్యాశాఖ మంత్రిగా ఇస్లామిక్ వేదాంతవేత్తగా సుపరిచితులని అన్నారు.మౌలానా అబుల్ కలాం ఆజాద్ బ్రిటిష్ పాలనను వ్యతిరేకిస్తూ 1912 లో అల్, హిలాల్, అల్ బలాల్ అనే పత్రికలను స్థాపించి ప్రజల్లో స్వాతంత్ర్య భావాలను రగిల్చినారని ఆ తర్వాత 1920 లో భారత జాతీయ కాంగ్రెస్ లో చేరి,1923 లో డిల్లీలో జరిగిన ప్రత్యేక కాంగ్రెస్ సదస్సుకు అధ్యక్షుడిగా అతి పిన్న వయస్సులో ఎన్నికయ్యారని,1940 నుండి 1946 వరకు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా పనిచేశారని,సత్యాగ్రహం క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొని సుమారు 10 సంవత్సరాలు జైలు శిక్ష అనుభవించారని, అనంతరం 1947 ఆగస్టు 15 నుండి 1858 ఫిబ్రవరి 22 న మరణించే వరకు భారతదేశపు తొలి విద్యాశాఖ మంత్రిగా 11 సంవత్సరాలు సేవలు అందించారని దేశంలో యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్, ఇండియన్ కౌన్సిల్ ఫర్, కల్చరల్ రిలేషన్స్,వంటి సంస్థలను మరియు ఖరగ్ పూర్ ఐ ఐ టి ని స్థాపించడం కీలక పాత్ర పోషించి సేవలు అందించారని భారతదేశంలో భావి తరాలకు అత్యున్నత విద్య అందించటానికి బంగారు బాటలు వేశారని వారి సేవలను కొనియాడుతూ వారి ఆశయసాధనకు కృషి చేయాలని మనం అందరం వారు చూపిన బాటలో నడుస్తూ వారి ఆశయాలను కొనసాగించటమే మనం వారికిచ్చే నిజమైన ఘన నివాళులు అని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అన్నారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు తూములూరి లక్ష్మీ నరసింహారావు, కిలారు అనిల్ కుమార్, కొట్టే రాజశేఖర్,నాగటి చంద్రశేఖర్, జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు గజ్జి సూర్యనారాయణ, జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దినేని రమేష్, వేల్పుల మురళి,కిలారు వెంకట రమణ, ,భూక్య సురేష్ నాయక్,పుల్లారావు,నాగరాజు, నగర కాంగ్రెస్ నాయకులు ఫజల్ ,ధోన్ వాన్ వెంకట్రావు నాయక్, పోతగాని రమణ, జాని వినయ్, పంది రాజు గౌడ్, దామా స్వరూప, రేఖా భార్గవి, అన్నపూర్ణ, రమాదేవి, చంద్రిక,నీలవేణి, దివ్య, రజనీ,స్రవంతి, జరీనా పద్మ తదితర నాయకులు పాల్గొన్నారు.

మౌలానా అబుల్ కలాం ఆజాద్ జీవితం స్ఫూర్తిదాయకం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. శ్రీజ.





- ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు.

ఖమ్మం నవంబర్ 11 మీ వార్త ప్రతినిధి:

స్వాతంత్ర్య సమరయోధుడు, భారత తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జీవితం స్ఫూర్తిదాయకమని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తెలిపారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో మౌలానా అబుల్ కలాం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా జాతీయ విద్యా దినోత్సవం, మైనారిటీ సంక్షేమ దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. ఆజాద్ విద్యా రంగానికి చేసిన సేవలు, ఆయన ఆలోచనలు, పోరాట పటిమ ప్రతీ ఒక్కరికీ ఆదర్శనీయమని కొనియాడారు. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఆజాద్, స్వతంత్ర భారత తొలి విద్యాశాఖ మంత్రిగా దేశ విద్యా వ్యవస్థకు బలమైన పునాదులు వేశారన్నారు. ఐఐటీ, ఐఐఎస్సీ, యూజీసీ, సాహిత్య అకాడమీ వంటి ప్రతిష్టాత్మక సంస్థల ఏర్పాటులో అబుల్ కలాం ఆజాద్ పాత్ర మరవరానిదని తెలిపారు. విద్య ద్వారానే సమాజంలో మార్పు, సమగ్ర అభివృద్ధి సాధ్యమని ఆజాద్ అన్నారని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్. రామ్మూర్తి, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మహ్మద్ ముజాహిద్, జిల్లా పశు సంవర్ధక అధికారి డా. పురందర్, జిల్లా శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఖమ్మంలో టీఆర్పీ టౌన్ కమిటీ నియామకం.

- నవంబర్ 19న ప్రారంభమయ్యే బీసీ రాజ్యాధికార పాదయాత్రను విజయవంతం చేయాలి.
- బీసీల రాజ్యాధికారమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ ఉద్యమంలో భాగస్వాములు కావాలి.
- టీఆర్పీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు దామాల సత్యం..

ఖమ్మం నవంబర్ 11 మీ వార్త ప్రతినిధి:





తెలంగాణ రాజ్యాధికార పార్టీ టీఆర్పీ ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలో పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు, సంస్థాగత నిర్మాణంలో భాగంగా ఖమ్మం టౌన్ కమిటీని ఏర్పాటు చేసి పలువురు నాయకులకు వివిధ బాధ్యతలు అప్పగించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీఆర్పీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు దామాల సత్యం, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు తేలపుట్ట జగపతి హాజరయ్యారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో నూతన కమిటీని ప్రకటించి నియామక పత్రాలు, పార్టీ కండువాలు అందజేశారు. ఖమ్మం నగర ప్రధాన కార్యదర్శిగా కేతవరపు లెనిన్, టౌన్ కార్యదర్శిగా తాడిశెట్టి ఉపేందర్, కార్యదర్శిగా దేవరకొండ రామారావు, విద్యార్థి విభాగం బాధ్యతల్లో బొమ్మిడి శాంతన్ ,అదురి అజయ్ తో పాటు పలువురిని నియమించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు దామాల సత్యం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు రాజకీయ అధికారం సాధించాలనే లక్ష్యంతో తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చేపట్టిన బీసీ రాజ్యాధికార యాత్ర సెప్టెంబర్ 17న గోల్కొండ కోట నుంచి ప్రారంభమై ప్రస్తుతం నల్గొండ జిల్లాలో కొనసాగుతోందని తెలిపారు. ఈ యాత్ర నవంబర్ 19 నుంచి ఖమ్మం జిల్లాలో ప్రారంభం కానున్న నేపథ్యంలో జిల్లా ప్రజలు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల ప్రజలు, యువత, విద్యార్థులు, ప్రజాసంఘాల నాయకులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.బీసీలకు జనాభా ప్రాతిపదికన రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాల్లో తగిన వాటా, అధికారం దక్కాలంటే ప్రతి ఒక్కరూ ఐక్యంగా ఉద్యమించాలని అన్నారు. ఖమ్మం జిల్లాలోని ప్రతి మండలం, ప్రతి గ్రామం, ప్రతి పట్టణం నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు స్వచ్ఛందంగా తరలివచ్చి పాదయాత్రకు ఘనస్వాగతం పలకాలని కోరారు. తీన్మార్ మల్లన్న ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లి తెలంగాణలో బీసీల రాజ్యాధికారం సాధించే దిశగా ప్రతి ఒక్కరూ శక్తివంచన లేకుండా కృషి చేయాలని అన్నారు.అనంతరం పార్టీలో నూతనంగా చేరిన కేతవరపు లెనిన్, తాడిశెట్టి ఉపేందర్, రామారావు, బొమ్మిడి శాంతన్ తదితరులకు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. తీన్మార్ మల్లన్న ఆలోచనలు, బీసీల రాజ్యాధికార సాధన లక్ష్యాలు, సామాజిక న్యాయం పట్ల ఆకర్షితులై తెలంగాణ రాజ్యాధికార పార్టీలో చేరినట్లు నూతన నాయకులు తెలిపారు. పార్టీ అభివృద్ధికి, రాబోయే బీసీ రాజ్యాధికార పాదయాత్ర విజయవంతానికి తమ వంతు కృషి చేస్తామని వెల్లడించారు.నూతనంగా నియమితులైన నాయకులు పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేయాలని ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు దామాల సత్యం సూచించారు.నవంబర్ 19న ఖమ్మం గడ్డపై ప్రారంభమయ్యే బీసీ రాజ్యాధికార పాదయాత్రను విజయవంతం చేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కదలిరావాలని టీఆర్పీ నాయకులు పిలుపునిచ్చారు.

ఖమ్మం జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యాలయంలో ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు.

ఖమ్మం నవంబర్ 11 మీ వార్త ప్రతినిధి:



ఖమ్మంలో స్వతంత్ర భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి, భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి జాతీయ విద్యా దినోత్సవం వేడుకలను ఖమ్మం జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఖమ్మం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ ఖాదర్ బాబా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ మహమ్మద్ ఖాదర్ బాబా మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య సంగ్రామంలో ఆజాద్ చేసిన త్యాగాలను, మత సామరస్యం కోసం ఆయన చేసిన కృషిని కొనియాడారు. ఆధునిక భారత విద్యా వ్యవస్థకు ఆయన వేసిన పునాదులు నేటికీ ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. యువత విద్యార్థులు ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని, ప్రజా గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకుంటూ ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ కార్యాలయ సిబ్బంది, అధికారులు మరియు పెద్ద సంఖ్యలో పాఠకులు పాల్గొని మహనీయుడికి నివాళులర్పించారు.

డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం.

- యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి.
- ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో డ్రగ్స్‌పై అవగాహన కార్యక్రమం.





సత్తుపల్లి నవంబర్ 11 మీ వార్త అర్ సి:

సత్తుపల్లి, విద్యార్థి దశ నుంచే మాదకద్రవ్యాల వినియోగంపై అవగాహన కలిగి ఉండాలని, డ్రగ్స్‌కు అలవాటుపడి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సత్తుపల్లి సీఐ సీహెచ్. సంపత్ కృష్ణ సూచించారు. సత్తుపల్లిలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో మంగళవారం డ్రగ్స్ నిర్మూలన, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీఐ సంపత్ కృష్ణ మాట్లాడుతూ.. డ్రగ్స్ వినియోగం వ్యక్తి ఆరోగ్యాన్నే కాకుండా కుటుంబాన్ని, సమాజాన్ని కూడా తీవ్రంగా ప్రభావితం చేస్తుందని తెలిపారు. విద్యార్థులు చెడు స్నేహాలకు, వ్యసనాలకు దూరంగా ఉంటూ లక్ష్యసాధన దిశగా ముందుకు సాగాలనిపిలుపునిచ్చారు.మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని, డ్రగ్స్‌కు సంబంధించిన అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తే పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బి. భాగ్యలక్ష్మి, అధ్యాపకులు ప్రమీల, వనజ, కల్పన, కృష్ణవేణి, రాణి, సమ్మక్క, శిరోమణి, రామారావు, వెంకటేశ్వరరావు, సౌజన్య తదితరులు పాల్గొన్నారు, డ్రగ్స్‌కు నో చెప్పండి.. ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు బాటలు వేయండి.

నూతన వస్త్రాలంకరణ వేడుకకు హాజరైన కొడాలి గోవింద రావు.



నేలకొండపల్లి నవంబర్ 11 మీ వార్త ఆర్ సి:

నేలకొండపల్లి మండలం భైరవునిపల్లి లో గోపి ఉపేందర్-నాగలక్ష్మి ల కుమార్తెలు వర్షిణి,హర్షిణి ల నూతన వస్త్రాలంకరణ, కుమారుడు శ్రీ బద్రీనాథ్ పంచెకట్టు వేడుకకు హాజరై చిన్నారులకు అక్షింతలు వేసి ఆశీర్వదించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొడాలి గోవింద రావు, కార్యక్రమంలో నాయకులు బొడ్డు బొందయ్య, గుడిబోయిన వెంకటేశ్వర్లు,మక్తాల రామకృష్ణ, నూక నాగయ్య,పొట్టపింజర రవి,సర్పంచ్ లు గుండపనేని లక్ష్మణరావు, కుక్కల నరేశ్,దుడ్డేల పవన్,మరికంటి రమేష్,గండు సైదులు,పెద్దపాక సైదులు,కిబట్టపోతుల కిరణ్,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీ హక్కుల సాధనకు ఛలో హైదరాబాద్ డిసెంబర్ 9న.

- ఒక్క జెండా ఆదివాసీ జెండా.
- ఒక్క పిలుపు ఆదివాసి పిలుపు.
- తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి కాపుల నాగరాజు.

చర్ల నవంబర్ 11 మీ వార్త ప్రతినిధి:



ఆదివాసీల హక్కుల సాధన, అస్తిత్వం, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణే లక్ష్యంగా డిసెంబర్ 9న హైదరాబాద్‌లో నిర్వహించనున్న ఆదివాసీల భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి కాపుల నాగరాజు నాయక్‌పోడ్ సమాజానికి పిలుపునిచ్చారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆదివాసీ సమాజం ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లేందుకు, రాజ్యాంగం కల్పించిన హక్కులు, రక్షణలను కాపాడుకునేందుకు ప్రతి ఆదివాసీ బిడ్డ ఉద్యమంలో భాగస్వామి కావాలని కోరారు. ఆదివాసీలకు సంబంధించిన చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని, గిరిజన ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. తమ భూమి, భుక్తి, అస్తిత్వం, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ కోసం ఆదివాసీలు ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. తరతరాలుగా ఆదివాసీలు అనుభవిస్తున్న హక్కులకు ఎలాంటి భంగం కలగకుండా రాజ్యాంగ రక్షణలను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఆదివాసీల జీవన స్థితిగతులు మెరుగుపడాలంటే ప్రభుత్వాలు గిరిజనుల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. డిసెంబర్ 9న హైదరాబాద్‌లో జరిగే బహిరంగ సభకు నాయక్‌పోడ్ సమాజం వేలాదిగా విల్లంబులతో తరలివచ్చి తమ ఐక్యతను, ఉద్యమ స్ఫూర్తిని చాటాలని కోరారు. ఈ సభ ద్వారా ఆదివాసీల గొంతుకను పాలకుల వరకు బలంగా వినిపిస్తామని స్పష్టం చేశారు. ఆదివాసీ హక్కుల సాధన కోసం ప్రజాస్వామ్యబద్ధంగా పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని తెలిపారు.

కానిస్టేబుల్ అభ్యర్థులకు మరో మంచి అవకాశం.

- జె.వి.ఆర్ ప్రభుత్వ కళాశాలలో ప్రత్యేక మాక్ టెస్ట్--2.
- ఈ నెల 13న పరీక్ష నిర్వహణ.. ఉదయం 10 గంటలకు ప్రారంభం.

సత్తుపల్లి నవంబర్ 11 మీ వార్త ఆర్.సి:



కానిస్టేబుల్ ఉద్యోగమే లక్ష్యంగా పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు మరింత మెరుగైన అవకాశాలు కల్పించే దిశగా సత్తుపల్లి జె.వి.ఆర్ ప్రభుత్వ కళాశాల ప్రత్యేక చొరవ తీసుకుంది. రాబోయే కానిస్టేబుల్ పరీక్షను దృష్టిలో ఉంచుకుని అభ్యర్థుల సన్నద్ధతను పరీక్షించడంతో పాటు, వారి సామర్థ్యాన్ని పెంపొందించేందుకు కళాశాల ఆధ్వర్యంలో ప్రత్యేక మాక్ టెస్ట్--2 నిర్వహించనున్నారు. ఈ నెల 13వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటలకు స్థానిక జె.వి.ఆర్ ప్రభుత్వ కళాశాలలో ఈ మాక్ టెస్ట్ ప్రారంభం కానుంది. ఈ విషయాన్ని కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ఎస్.కె. పీర్ సాహెబ్ ఒక ప్రకటనలో వెల్లడించారు.పోటీ పరీక్షల్లో విజయం సాధించాలంటే కేవలం చదవడం మాత్రమే కాకుండా, పరీక్షా విధానంపై అవగాహన, సమయపాలన, ప్రశ్నలను వేగంగా విశ్లేషించే నైపుణ్యం ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి మాక్ టెస్టులు అభ్యర్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు, తమ బలాలు, బలహీనతలను గుర్తించి అసలు పరీక్షకు మరింత సమర్థవంతంగా సిద్ధమయ్యేందుకు దోహదపడతాయని తెలిపారు.కావున సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని కానిస్టేబుల్ ఉద్యోగాలకు సిద్ధమవుతున్న ఆసక్తిగల యువతీ యువకులందరూ ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకుని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ఎస్.కె. పీర్ సాహెబ్ కోరారు. ఉద్యోగ సాధన దిశగా యువతకు ఉపయోగపడే ఈ మాక్ టెస్ట్‌ను సద్వినియోగం చేసుకుని విజయానికి మరో అడుగు ముందుకు వేయాలని సూచించారు.

సర్పంచ్ వెంకటలక్ష్మి కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీ వద్దిరాజు,మాజీ ఎమ్మెల్యే కందాళ.

- నరసింహారావు మృతి పట్ల ప్రగాఢ సంతాపం.. కుటుంబ సభ్యులకు పరామర్శ.
- కష్టకాలంలో అండగా ఉంటామని బీఆర్ఎస్ నేతల భరోసా.



నేలకొండపల్లి నవంబర్ 11 మీ వార్త ఆర్ సి:

నేలకొండపల్లి గ్రామ సర్పంచ్ వెంకటలక్ష్మి భర్త శీలం నరసింహారావు మృతి చెందడంతో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర,మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. నరసింహారావు మృతి విషయం తెలుసుకున్న వారు బుధవారం నేలకొండపల్లిలోని ఆయన నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా నరసింహారావు చిత్రపటానికి నివాళులర్పించి, ఆయన కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించి ఓదార్చారు. కుటుంబ పెద్దను కోల్పోయి దుఃఖంలో ఉన్న సర్పంచ్ వెంకటలక్ష్మి, ఇతర కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. నరసింహారావు మృతి ఆ కుటుంబానికి తీరని లోటని పేర్కొన్నారు. ఆప్తులను కోల్పోయిన బాధ వర్ణనాతీతమని, ఇలాంటి క్లిష్ట సమయంలో కుటుంబ సభ్యులు మనోధైర్యాన్ని కోల్పోకుండా ధైర్యంగా ఉండాలని సూచించారు. మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ,కుటుంబ సభ్యులకు ఈ బాధను తట్టుకునే శక్తిని భగవంతుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఎలాంటి కష్టం వచ్చినా తాము అండగా ఉంటామని భరోసా కల్పించారు.బీఆర్ఎస్ పార్టీ తరఫున కుటుంబానికి అన్ని విధాలా తోడ్పాటు అందిస్తామని,ఈ కష్టకాలంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు కుటుంబ సభ్యులకు అండగా నిలుస్తారని తెలిపారు. ప్రజాప్రతినిధులుగా బాధిత కుటుంబాన్ని పరామర్శించి, వారి బాధలో భాగస్వాములయ్యారు ఎంపీ వద్దిరాజు రవిచంద్ర,మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి పరామర్శతో కుటుంబ సభ్యులకు కొంత మనోధైర్యం లభించింది. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

మున్నూరు కాపుల సంక్షేమం, అభివృద్ధికి కృషి చేస్తాం.

- తెలంగాణ మున్నూరు కాపు సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా నూతన కమిటీ ఎన్నిక.

ఖమ్మం నవంబర్ 11 మీ వార్త ప్రతినిధి:

ఖమ్మం నగరంలోని మున్నూరు కాపు బాలుర వసతి గృహంలో తెలంగాణ మున్నూరు కాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఖమ్మం జిల్లాకు చెందిన మున్నూరు కాపు సంఘం ముఖ్య నాయకులు, జేఏసీ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా తెలంగాణ మున్నూరు కాపు సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు.జిల్లా కమిటీ అధ్యక్షుడిగా అర్జేసి కృష్ణ, జిల్లా కార్యదర్శిగా బచ్చు విజయ్ కుమార్ ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షుడు అర్జేసి కృష్ణ మాట్లాడుతూ తమపై నమ్మకంతో జిల్లా కమిటీ బాధ్యతలు అప్పగించిన సంఘం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. మున్నూరు కాపు సమాజ అభ్యున్నతికి, సంక్షేమానికి, విద్యా, ఉద్యోగ, సామాజిక రంగాల్లో అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు. సమాజంలోని పేద, మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలుస్తూ విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని, యువతకు సరైన మార్గదర్శనం కల్పిస్తామని తెలిపారు. మున్నూరు కాపుల ఐక్యతను బలోపేతం చేస్తూ సంఘాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తామని అన్నారు.జిల్లా కార్యదర్శి బచ్చు విజయ్ కుమార్ మాట్లాడుతూ మున్నూరు కాపు కులస్తులందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చి సంఘటిత శక్తిగా ముందుకు నడిపించడమే తమ ప్రధాన లక్ష్యమని అన్నారు. విద్యార్థులకు విద్యా పరంగా ప్రోత్సాహం అందించడం, యువతకు ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించడం, సంఘంలోని ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు.



సంఘం బలోపేతానికి ప్రతి ఒక్కరి సహకారం తీసుకుంటూ నాయకులందరినీ కలుపుకొని ముందుకు సాగుతామని పేర్కొన్నారు.మున్నూరు కాపు ఖమ్మం జిల్లా గౌరవ అధ్యక్షులు డాక్టర్ లక్కినేని రఘు మాట్లాడుతూ మున్నూరు కాపు సమాజం విద్యా, ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాల్సిన అవసరం ఉందన్నారు. నూతన కమిటీ నాయకత్వంలో జిల్లాలో సంఘాన్ని బలోపేతం చేస్తూ, యువతకు మరియు విద్యార్థులకు ప్రోత్సాహం అందించి, సమాజ అభ్యున్నతికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.లక్కినేని సుధీర్ మాట్లాడుతూ మున్నూరు కాపుల ఐక్యతే సమాజ అభివృద్ధికి ప్రధాన బలమని, ప్రతి ఒక్కరూ సంఘం కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని అన్నారు. నూతన కమిటీకి తమ సంపూర్ణ సహకారం అందిస్తూ సమాజ సంక్షేమం కోసం కలిసి



పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మున్నూరు కాపు సంఘం ముఖ్య నాయకులు, జేఏసీ నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు. నూతన కమిటీ సభ్యులు మున్నూరు కాపుల సంక్షేమం, అభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేస్తామని వెల్లడించారు.

ఘనంగా ఏఐకేఎస్ జాతీయ మహాసభల ప్రచార జాతా ప్రారంభం.

- ఈనెల 15 నుంచి 18 వరకు నల్లగొండలో జాతీయ మహాసభలు.
- 15 న రైతు బహిరంగ సభకు రైతులు తరలిరావాలి.
- రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ.

కామేపల్లి, నవంబర్ 11మీ వార్త ప్రతినిధి:

అఖిల భారత కిసాన్ సభ (ఏఐకేఎస్) 36 వ, జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు పిలుపునిచ్చారు.
ఈనెల 15, 16, 17, 18 తేదీలలో నల్లగొండ జిల్లాలో నిర్వహించనున్న జాతీయ మహాసభల ప్రచార జాతా బుధవారం కామేపల్లి మండలం అడవి మద్దులపల్లి గ్రామం లో ఘనంగా బుధవారం ప్రారంభించారు.రైతు సంఘం జిల్లా సీనియర్ నాయకులు ఇంజం నాగభూషణం అఖిల భారత కిసాన్



సభ జెండా ఊపి జాతా ప్రారంభం చేశారు.అనేక గ్రామాల్లో ప్రచార సభలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ హాజరై మాట్లాడుతూ దేశవ్యాప్తంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు.కార్పొరేట్ వ్యవసాయం కు వ్యతిరేకంగా రైతాంగ హక్కుల సాధన, చట్టబద్ధమైన గిట్టుబాటు ధరలు వ్యవసాయ కార్మికుల సంక్షేమం, రైతు కూలీల సమస్యలపై జాతీయ మహాసభల్లో విస్తృతంగా



చర్చించనున్నట్లు తెలిపారు. మహాసభలు సందర్భంగా ఈనెల 15 న జరిగే రైతు బహిరంగ సభ మహాసభలను విజయవంతం చేయడానికి రైతు సంఘశీ, ప్రజాసంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల జిల్లా నాయకులు ,గుండా సత్యనారాయణ రెడ్డి,అంబటి శ్రీనివాసరెడ్డి, బాదావత్ శ్రీనివాసరావు, రాయల సత్యనారాయణ, సకినాల శ్రీనివాసరావు, అడపా ఉపేందర్, రామనాథం, జారె గోపయ్య, కిన్నెర రాంచద్రయ్య, ఉప్పతల వెంకన్న, మేడా నాగేశ్వరరావు, స్వరూప, రవి తదితరులు పాల్గొన్నారు.

20వ వార్షికోత్సవాన్ని జయప్రదం చేయండి.

- దళిత హక్కుల ను హరిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు.
- యామాల గోపాలరావు రాష్ట్ర సమితి సభ్యులు.
- పగిడిపల్లి ఏసు జిల్లా అధ్యక్షులు.

సత్తుపల్లి నవంబర్ 11 మీ వార్త టౌన్ రిపోర్టర్:

సత్తుపల్లి పట్టణందళిత హక్కుల పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర 20వ వార్షికోత్సవాలు ఈనెల 29 30వ తేదీలలో హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగుతున్నాయని, ఈ వార్షికోత్సవాలను జయప్రదం చేయాలని రాష్ట్ర సమితి సభ్యులు యామాల గోపాలరావు జిల్లా అధ్యక్షులు పగిడిపల్లి ఏసు లు తెలిపినారు. స్థానిక సత్తుపల్లి పట్టణ కేంద్రంలో కళాభారతి లో దళిత హక్కుల పోరాట సమితి కరపత్ర ఆవిష్కరణ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తరతరాలుగా ఆ నిశివేత అంటరానితనం వివక్షత దోపిడి వీడనాల కింద నలిగిపోతున్న అట్టడుగు వర్గాలైన అశేష శ్రామిక కులాల అభి యున్నతి లక్షంగా దళిత హక్కుల పోరాట సమితి ఆవిర్భవించింది. సమాజంలో తరతరాలుగా



అంటరానితనం అనేక అవమానియా దురాచారానికి అత్యంత దారుణంగా బలైపోతున్న దళితులను సామాజిక ఆర్థిక రాజకీయ ఆధిపత్యాన్ని ప్రదర్శించి అనిచివేతలను ఎదిరించిందని వారు అన్నారు. సమానత్వాన్ని సాధించేందుకు సంఘటితంగా చైతన్యవంతంగా చేయడంలో ప్రధాన లక్ష్యంతో దళిత సామాజిక దృక్పథంతో ఏర్పడిన దళిత హక్కుల పోరాట సమితి 2006 అక్టోబర్ 22న విశాఖపట్నంలో ఆవిర్భవించిందని ఆనాటి నుండి ఈనాటి వరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దళితుల పట్ల వివక్షత అంటరానితనానికి అనేక పోరాటాలు ఉమ్మడి రాష్ట్రాలలో ఉద్యమాలు నడిపిన చరిత్ర ఒక డిహెచ్పిఎస్కే ఉందని వారు పేర్కొన్నారు.స్వాతంత్రం వచ్చి 80 సంవత్సరాలు అయినా దళిత వర్గాలలో మార్పులు చేయాల్సిన పాలకులు చవతి తల్లి ప్రేమను వలకపోస్తూ దళిత వర్గాలను కించపరిచే విధంగా అభివృద్ధి కులనిర్మూలన కాగితాలకే పరిమితం అయినదని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దళిత బలహీన వర్గాల హక్కుల కొరకు అభివృద్ధికి రాజ్యాంగం ద్వారా కల్పించిన రిజర్వేషన్లు గత కొన్ని సంవత్సరాలుగా పాలకులు అనుసరిస్తున్న సరళీకరణ ఆర్థిక విధానాలు మరియు ప్రైవేట్ ఏ దేశం విధానాల వలన రోజురోజుకు దళితులు వెనుకబాటు తరానికి గురి అవుతున్నారని ఆ వైపున ప్రైవేట్ రంగంలో కూడా రిజర్వేషన్లు కల్పించి వారి హక్కుల కు భంగం కల్పించకుండా చూడాలని పాలక ప్రభుత్వాలని డిమాండ్ చేసినారు.ఈ కార్యక్రమంలో డిహెచ్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి యంగల ఆనందరావు, రాష్ట్ర సమితి సభ్యులు తడికమళ్ళ యోబు, లతోపాటు గోళ్ళమూడి శ్రీనివాసరావు, పరిగడుపు లక్ష్మణ్, సింగిపోగు రాంబాబు, చిల్లి ముంత మధు,కొత్తపల్లి కుమార్, చాట్ల సంటి తదితరులు పాల్గొన్నారు.

క్రమ శిక్షణతో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి.





- వనవాసీ ప్రాంత సహ మహిళా ప్రముఖ్ ఆశాలత.

చర్ల నవంబర్ 11 మీ వార్త ప్రతినిధి:

విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవడం ద్వారా తల్లిదండ్రుల కన్న కలలను సాకారం చేయాలని వనవాసీ కళ్యాణ పరిషత్ ప్రాంత మహిళా సహ ప్రముఖ్ పెద్దాడ ఆశాలత అన్నారు. బెస్త కొత్తూరు గ్రామానికి చెందిన రైతు నల్లూరి రామకృష్ణ సతీమణి తులసికుమారి జ్ఞాపకార్థం వారి కుమారుడు, కోడలు నల్లూరి రూప్ చంద్ – శిరీష దంపతులు వనవాసీ కళ్యాణ పరిషత్ కొమరం భీం, శబరి బాలికా నిలయం విద్యార్థులకు భోజన ఏర్పాట్లు చేసారు. ఈ సందర్భంగా నిలయ కమిటీ కార్యదర్శి జవ్వాది మురళీ కృష్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆశాలత మాట్లాడుతూ వనవాసీ సంస్థ కేవలం ఆదివాసీల అభ్యున్నతి కొరకు ఏర్పాటు చేసినదని అని తెలిపారు. వారికి విద్య, వైద్యం అందచేస్తూ వారికి భరోసా ఇస్తోందని వెల్లడించారు. సంస్థ ప్రభుత్వం నుండి ఎటువంటి ఆర్థిక సహాయం తీసుకోదని, దాతల ద్వారానే నిదులను సేకరిస్తుందని వెల్లడించారు. వనవాసీకు నల్లూరి కుటుంబం అందిస్తున్న సేవలు మరువలేనిదని పేర్కొన్నారు. చిన్నారుల చదువులకు వారు ప్రతి ఏటా తమ సహకారం అందిస్తున్నారని, ఇటువంటి దాతలు తమకు లభించడం సంతోషకరమని అన్నారు. విద్యార్థులు దాతల సహకారంను వృదా చేయకుండా చదువుకొని ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నిలయ కమిటీ సహ కోశాదికారి వేములపల్లి ప్రవీణ్ బాబు, ఉపాధ్యక్షులు గోగికార్ రాంలక్ష్మణ్, నల్లూరి కృష్ణార్జున్ రావు దంపతులు, సూరిబాబు దంపతులు, ఇతర కుటుంబ సభ్యులు, పెద్దాడ గీతానంద్, హితా నంద్, నిలయ ప్రముఖ్ లు వరలక్ష్మి, సంతోష్, ముఖేష్, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

మౌలానా అబ్దుల్ కలాం కలాం ఆజాద్ సేవలు చిరస్మరణీయం.





- విద్యాభివృద్ధికి ఆయన వేసిన పునాదులు దేశానికి ఆదర్శం

- ఎమ్మెల్యే మట్టా రాగమయి, మట్టా దయానంద్.

సత్తుపల్లి నవంబర్ 11 మీ వార్త ఆర్ సి:

సత్తుపల్లి, భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి, స్వాతంత్ర్య సమరయోధుడు, గొప్ప విద్యావేత్త మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకొని సత్తుపల్లి పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భారత స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించిన మౌలానా అబుల్ కలాం ఆజాద్, స్వతంత్ర భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రిగా దేశ విద్యారంగ అభివృద్ధికి విశేష కృషి చేశారని కొనియాడారు. విద్య అనేది ప్రతి ఒక్కరి హక్కు అనే భావనతో, ఆధునిక విద్యావ్యవస్థకు బలమైన పునాదులు వేశారని పేర్కొన్నారు. దేశంలో విద్యా, విజ్ఞాన రంగాల అభివృద్ధికి ఆయన చేసిన సేవలు తరతరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ విద్యాభివృద్ధికి కృషి చేయాలని, సమానత్వం, జాతీయ సమైక్యత, సామరస్య భావాలను సమాజంలో పెంపొందించాలని పిలుపునిచ్చారు. మహనీయుల ఆశయాలను స్మరించుకోవడమే కాకుండా, వారి అడుగుజాడల్లో నడవడమే వారికి అందించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ రిహానా బేగం కమల్ పాషా, నూతన ఏఎంసీ చైర్మన్ చల్లగుళ్ల నరసింహారావు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సత్తుపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి, సీనియర్ నాయకులు శివ, వేణు, సామేలు, మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు.

సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల నిరసన దీక్ష.

- సోదా కంపెనీ యందు పనిచేస్తున్న కార్మికుల 20 శాతం లాభాల బోనస్ ఇవ్వాలని డిమాండ్.

- కార్మికుల్ని వేధిస్తూ శ్రమ దోపిడీ చేస్తున్న యాజమాన్యం.

కొత్తగూడెం నవంబర్ 11 మీ వార్త ఆర్ సి:

వికేసిఎం కోల్ మైన్ లొ మట్టి వెలికి తీసే పనులను నిర్వహిస్తున్న సోదా కంపెనీ యందు పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు రావలసిన 20% బోనస్ను చెల్లించాలని చట్టబద్ధ హక్కులు సౌకర్యాలు అమలు చేయాలని కార్మికులపై వేధింపులు మానుకోవాలని తదితర డిమాండ్లతో మంగళవారం రెండవ షిఫ్ట్ నుండి సింగరేణి కాంటాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో కార్మికుల నిరసన దీక్ష ప్రారంభమై రెండోరోజు కొనసాగుతుంది ఈ సందర్భంగా కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ నాయకులు ఏఐటీయు సీ కాంట్రాక్ట్ విభాగశీ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి జి వీరస్వామి ఐఎన్టీయూసీ కాంట్రాక్టు విభాగం రాష్ట్ర నాయకులు జెట్టి మోహన్ ఐఎఫ్టియు కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి ఎన్ సంజీవ్ సిఐటియు నాయకులు నాగయ్య బి ఎం ఎస్ నాయకులు రఘు టీబీజీకేఎస్ నాయకులు హైమద్ డిడబ్ల్యూఎస్ నాయకులు బాచి హెచ్ఎంఎస్ నాయకులు జలీల్ టి టి ఎన్ టియు సి నాయకులు కోటి సికేహెచ్ పిఎస్ నాయకులు తోకల రామచందర్ తదితరులు



ప్రసంగిస్తూ గత రెండు నెలలుగా బోనస్ చెల్లించాలని సోదా యాజమాన్యంతొ వికేసిఎంలో పనిచేస్తున్న ఓబి కాంట్రాక్ట్ కార్మికులు రెండు నెలలుగా శోదయాజమాన్యాన్ని కోరుతున్నప్పటికీ సోదా యాజమాన్యం చర్చల పేరుతోటి కాలయాపన చేస్తూ కార్మికులకు రావలసినటువంటి బోనస్ను ఇవ్వకుండా జాప్యం చేస్తూ కార్మికులకు ఎటువంటి సమాచారం లేకుండా నిన్న అతి తక్కువ బోనస్ను కార్మికుల యొక్క ఎకౌంట్లో వేసినందుకు నిరసనగా నిన్నటి మధ్యాహ్నం నుండి వీకే సీఎం కోల్ మైన్ పరిధిలో పనిచేస్తున్నటువంటి కాంట్రాక్ట్ కార్మికులందరూ కూడా తమ నిరసనను వ్యక్తం చేశారు ఆ నిరసన కార్యక్రమం ఈరోజు కూడా పూర్తిగా కొనసాగింది ఈ నిరసన కార్యక్రమం కొనసాగడానికి కార్మికుల యొక్క తీవ్ర నిరసన ఎదుర్కోవడానికి పూర్తి బాధ్యత శోద యాజమాన్యం దేనని కార్మికులకు రావలసినటువంటి బోనస్ను ఇవ్వకుండా అతి తక్కువ బోనస్ ఇవ్వడం వల్ల కార్మికులు తమ ఆగ్రాహాన్ని వ్యక్తం చేస్తూ నిరసన కార్యక్రమంలోకి దిగడం జరిగిందని పూర్తిస్థాయి బోనసు ఇచ్చేవరకు కూడా కార్మికులు ఎవరు నిరసనను విరమించే పరిస్థితి లేనందున అటు సింగరేణి యాజమాన్యం ఇటు కాంటాక్ట్ కార్మిక సంఘాలు శోదా యాజమాన్యం చర్యల వల్ల ఇబ్బందులు పడుతున్నందున తక్షణమే సింగరేణి యాజమాన్యం స్పందించి కార్మికులకు రావలసినటువంటి పూర్తిస్థాయి బోనసును ఇప్పించి ఈ యొక్క నిరసన కార్యక్రమం ముగించే విధంగా కృషి చేయాలని ఈ సందర్భంగా నాయకులు కోరారు లేనిచో కార్మికుల యొక్క నిరసన తీవ్ర రూపం దాల్చి అది నిరవధిక ఆందోళన కార్యక్రమాలకు పూను కొనుశీదని ఈ సందర్భంగా జేఏసీ నాయకులు సోద యాజమాన్యాన్ని హెచ్చరించారు తక్షణమే సోదా యాజమాన్యం కార్మిక సంఘాల సింగరేణి యాజమాన్య ఉన్నత అధికారుల విజ్ఞప్తిని ఆలోచించి కార్మికులకు రావలసిన పూర్తిస్థాయి బోనస్ను ఇవ్వాలని జేఏసీ నాయకులు కోరారు

ఈ యొక్క కార్యక్రమంలో మార్షల్ శ్రీను సతీష్ జి వెంకన్న ఎస్ అశోక్ ప్రమోద్ శివ పాషా బాజీ కోటి నవీన్ శ్రీను కోటేశ్వరరావు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రైతు వ్యతిరేక విధానాలను విడనాడాలి

- రైతాంగ సమస్యల పరిష్కారానికి ఐక్య పోరాటాలు అవసరం: మచ్చా రామారావు

చర్ల నవంబర్ 11 మీ వార్త ప్రతినిధి:

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను వెంటనే విడనాడాలని సీపీఎం చర్ల మండల కార్యదర్శి మచ్చా రామారావు డిమాండ్ చేశారు. రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించడంతో పాటు, వ్యవసాయ రంగాన్ని సంక్షోభం నుంచి గట్టెక్కించేందుకు ప్రభుత్వాలు తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. చర్ల మండల పరిధిలోని చిన్నముడిసెలేరు గ్రామంలో బుధవారం రైతు సంఘం శాఖ జనరల్ బాడీ సమావేశం పర్సిక సూరిబాబు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మచ్చా రామారావు, రైతు సంఘం మండల కార్యదర్శి నల్లగట్ల మూర్తి, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బందెల చంటి మాట్లాడుతూ ప్రభుత్వాల విధానాలపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.



రైతులు పండించిన పంటలకు సరైన గిట్టుబాటు ధరలు లభించక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, మరోవైపు వ్యవసాయ పెట్టుబడులు పెరిగి సాగు భారంగా మారుతోందని పేర్కొన్నారు. రైతులు, వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్య వైఖరిని వీడాలని డిమాండ్ చేశారు. రైతాంగ హక్కుల పరిరక్షణ కోసం రైతులు, వ్యవసాయ కార్మికులు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ నెల 15 నుంచి 18వ తేదీ వరకు నల్లగొండలో నిర్వహించనున్న 36వ అఖిల భారత కిసాన్ మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ మహాసభలకు రైతులు, వ్యవసాయ కార్మికులు, మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఈ సమావేశంలో మీడే మిల్స్ అధ్యక్షురాలు శ్యామల, సమ్మక్క, చంద్రం, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు, సీపీఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల విస్తరణే లక్ష్యంగా ముందడుగు.

- మహిళా సంఘాల బలోపేతానికి చేయూత. - రహదారులు, డ్రైనేజీలతో మెరుగైన పారిశుధ్యం. - కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు.

కొత్తగూడెం సెప్టెంబర్ 11 వార్త ఆర్ సి:



రూ.47 లక్షల వ్యయంతో నిర్మించిన అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే చుంచుపల్లి క్షేత్రస్థాయిలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల విస్తరణే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని పెనగడప-అంబేద్కర్ నగర్, వెంకటేశ్వర కాలనీ, బంజారాహిల్స్ నందతాండా, గరిమెళ్ళపాడు ప్రాంతాల్లో దాదాపు రూ. 47 లక్షల వ్యయంతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. అంబేద్కర్ నగర్‌లో రూ. 10 లక్షలు, వెంకటేశ్వర కాలనీలో రూ. 10 లక్షలతో నిర్మించిన వీవో భవనాలతో పాటు, నందతాండాలో రూ. 12 లక్షలతో పూర్తి చేసిన అంతర్గత సీసీ రోడ్డును ఆయన ప్రారంభించారు. అనంతరం గరిమెళ్ళపాడులో రూ.15 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డు, మురుగు కాలువల పనులను ప్రారంభించి ప్రజల వినియోగానికి అప్పగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మహిళా సంఘాల బలోపేతానికి, పొదుపు సమాఖ్యల నిర్వహణకు వీవో భవనాలు ఎంతో కీలకంగా ఉపయోగపడతాయన్నారు. బస్తీలు, కాలనీల్లో సీసీ రహదారులు, డ్రైనేజీల నిర్మాణంతో స్థానిక పారిశుధ్య సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం సంతృప్తికరమన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం దృష్టి సారిస్తూ పల్లె, పట్టణ ప్రగతికి తోడ్పాటునందిస్తామని చెప్పారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్, నాయకులు సలిగంటి శ్రీనివాస్, వాసిరెడ్డి మురళి, కంచర్ల జమలయ్య, తహసీల్దార్ నాగరాజు, ఎంపివో సంధ్య, పిఆర్ డీఈ నాగేందర్, ఏఈ నవీన్ కుమార్, ఏపీఎం సిసి రమాదేవి, నాయకులు నీడలా సుధాకర్, మన్నెం వెంకన్న, సర్పంచ్ సీతారాములు, సర్పంచ్ వాడే రాములు, జగదాంబ, గుగులోత్ నగేష్, సింగిరాల రమేష్, అంకుష్, రవి, తాజుద్దీన్, నవీన్, ఉదయ్, తూముల శ్రీనివాస్ గడ్డం మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజ్మీర బాలాజీ నాయక్, మురళి, సింగిరాల రేణుక, బండిశృతి ఎల్లబోయిన కళావతి, పాముల ఉమాదేవి, పోరండ్ల రాజమణి, తూముల రత్నకుమారి, గుంజపడుగు సరిత, జక్కుల మల్లమ్మ, ఉడుత లత, అర్జున్ ఉపేంద్ర చారి సుమిత్ పాసి, బుర్ర సత్యనారాయణ, సొప్పరి శశి సుప్పరి శివ ఫజల్ సింగిరాల అనుదీప్, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి పంచాయతీలో 60 మందికి పైగా కూలీలు హాజరు కావాలి.

- నీటిపారుదల శాఖ పనులకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయండి.

నేలకొండపల్లి నవంబర్ 11 మీ వార్త ఆర్ సి:



ప్రతి గ్రామ పంచాయతీలో ఉపాధి హామీ పనులకు రోజుకు కనీసం 60 మందికి పైగా కూలీలు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని నేలకొండపల్లి ఎంపీడీవో ఎం. యర్రయ్య అధికారులను ఆదేశించారు.
నీటిపారుదల శాఖ పరిధిలోని పంట కాలువలు,నీటి కుంటలు,చెరువుల అభివృద్ధి పనులను గుర్తించి,వాటి నిర్వహణకు సంబంధించి వీబీజీ రాంజీ పథకం కింద సమగ్ర యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని సూచించారు. బుధవారం పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ దివ్య దేవరాజన్ ఎంపీడీవోలు, ఏపీవోలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా పథకం అమలు,పనుల గుర్తింపు,కూలీల హాజరు పెంపు తదితర అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. అనంతరం నేలకొండపల్లి మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఎంపీడీవో యర్రయ్య మాట్లాడుతూ, మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో చేపట్టాల్సిన పనులను ప్రాధాన్యత క్రమంలో గుర్తించాలని తెలిపారు.

ముఖ్యంగా నీటిపారుదల శాఖకు సంబంధించిన పంట కాలువలు, చెరువులు, నీటి కుంటల్లో అభివృద్ధి పనులను గుర్తించి పంచాయతీల వారీగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని చెప్పారు.ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో కూలీలకు విస్తృతంగా పనులు కల్పించడంతో పాటు, పనులకు హాజరయ్యే కూలీల సంఖ్యను పెంచేందుకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. పథకం ఉద్దేశాలు, ప్రయోజనాలను కూలీలకు వివరించి, ప్రతి పంచాయతీ నుంచి అధిక సంఖ్యలో కూలీలు పనులకు వచ్చేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మండల పంచాయతీ అధికారి ఎం. శ్రీనివాసరావు,వీబీజీ రాంజీ పథకం ఏపీవో అమ్మాజాన్, ఈసీ శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

మున్నూరు కాపు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా గుండా బ్రహ్మం ఏకగ్రీవ ఎన్నిక.

నేలకొండపల్లి నవంబర్ 11 మీ వార్త ఆర్ సి:



నేలకొండపల్లి మున్నూరు కాపు సంఘం ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షుడిగా నేలకొండపల్లికి చెందిన గుండా బ్రహ్మం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఖమ్మం జిల్లా కేంద్రంలో బుధవారం నిర్వహించిన మున్నూరు కాపు సంఘం సమావేశంలో జిల్లా నాయకులు, సంఘం ప్రతినిధులు పాల్గొని నూతన కార్యవర్గ ఎంపికపై చర్చించారు. ఈ సందర్భంగా నేలకొండపల్లికి చెందిన గుండా బ్రహ్మంను జిల్లా ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకుంటూ నిర్ణయం తీసుకున్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన బ్రహ్మంను సంఘం నాయకులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గుండా బ్రహ్మం మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి కీలకమైన బాధ్యతలు అప్పగించిన జిల్లా అధ్యక్షుడు గుండాల కృష్ణకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తన ఎన్నికకు సహకరించిన సంఘం నాయకులు,పెద్దలు, సభ్యులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.తనకు అప్పగించిన బాధ్యతను పదవిగా కాకుండా ఒక సేవా అవకాశంగా భావించి సంఘం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. మున్నూరు కాపు సంఘాన్ని గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానన్నారు. సంఘం సభ్యుల మధ్య ఐక్యత, పరస్పర సహకారం పెంపొందించడంతో పాటు సామాజికంగా, విద్యాపరంగా, ఆర్థికంగా వెనుకబడిన వారి అభ్యున్నతికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.యువతను సంఘం కార్యక్రమాల్లో భాగస్వాములను చేస్తూ సంఘం అభివృద్ధికి అందరినీ కలుపుకొని ముందుకు సాగుతానని చెప్పారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ సంఘం ఆశయాలు, లక్ష్యాల సాధనకు కట్టుబడి పనిచేస్తానని గుండా బ్రహ్మం స్పష్టం చేశారు.

పేకాట స్థావరంపై పోలీసుల మెరుపు దాడి..ఇద్దరు అదుపులో, నలుగురు పరారీ.

సింగరేణి నవంబర్ 11 మీ వార్త ప్రతినిధి:



సింగరేణి మండల పరిధిలోని ఉసిరికాయలపల్లి శ్రీ కోట మైసమ్మ ఆలయ ప్రాంగణంలో గల ఖాళీ స్థలంలోని జామ తోటలో రహస్యంగా పేకాట ఆడుతున్న స్థావరంపై పోలీసులు దాడి చేసి పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు బ్లూ కోల్ట్స్ పోలీస్ సిబ్బందితో కలిసి స్థానిక ఎస్సై వి. రమేష్ హఠాత్తుగా తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో అక్కడ బోడ సంతోష్, లాకవత్ చింటు, మూడు వినోద్, భూక్యా రాజేష్, లాకవత్ రత్నం, మూడు రవి అనే ఆరుగురు వ్యక్తులు పేకాట ఆడుతున్నట్లు పోలీసులు గుర్తించారు. వీరిలో ఇద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకోగా, మిగతా నలుగురు అక్కడికక్కడే పరారయ్యారు. అదుపులోకి తీసుకున్న నిందితుల వద్ద నుంచి ?13,200 నగదు, ఒక ఆటో, రెండు మొబైల్ ఫోన్లు మరియు పేకముక్కలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారికైనా కఠిన చర్యలు తప్పవని, మండలంలో జూదం, పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సై రమేష్ హెచ్చరించారు.

కామేపల్లి మండల పాస్టర్స్ ఫెలోషిప్ నూతన అధ్యక్షుడిగా కలకోటి రాజన్న, కార్యదర్శిగా త్యాగరాజు ఎన్నిక.

- క్రైస్తవులు ఐకమత్యంతో ముందు సాగాలి.

- మండల పాస్టర్స్ ఫెలోషిప్ గౌరవ సలహాదారుడు పాస్టర్ యేసేపు పిలుపు.

కామేపల్లి నవంబర్ 11 మీ వార్త ప్రతినిధి:



క్రైస్తవులంతా ఐకమత్యంతో ముందుకు సాగాలని పాస్టర్స్ ఫెలోషిప్ మండల గౌరవ సలహాదారుడు పాస్టర్ గుండ్ల యేసేపు పిలుపునిచ్చారు. బుధవారం కామేపల్లి మండలం మద్దులపల్లి రారాజు ప్రార్థన మందిరంలో జరిగిన మండల పాస్టర్స్ ఫెలోషిప్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. క్రైస్తవులందరినీ కలుపుకొని ముందుకు సాగాలని, శాంతియుతంగా ఫెలోషిప్ ను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. మండల పరం గా క్రిస్టియన్స్ కు రావాల్సిన ప్రభుత్వ సంక్షేమ పథకాలను తక్షణమే అందించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల పాస్టర్స్ ఫెలోషిప్ నూతన అధ్యక్షుడిగా కల కోటి రాజన్న, సెక్రటరీగా సురపల్లి త్యాగరాజు, ట్రెజరర్ గా బోడ సురేష్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన పాస్టర్లు అబ్రహం, రమేష్, డానియల్, ఖమ్మం రమేష్ , యోసేబు తదితరులు పాల్గొన్నారు.

ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న మండల స్పెషల్ ఆఫీసర్ ప్రమీల.

- మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు.

కారేపల్లి నవంబర్ 11 మీ వార్త ప్రతినిధి:



దేశ ప్రథమ విద్యాశాఖ మంత్రిగా పనిచేసిన అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను బుధవారం కారేపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా జరుపుకున్నారు. ఆజాద్ చిత్రపటానికి ఐసిడిఎస్ పిడి,మండల స్పెషల్ ఆఫీసర్ ఏ ప్రమీల పూలమాలలు వేసి నివాళులర్పించారు. సందర్భంగా మాట్లాడుతూ దేశ తొలి విద్యాశాఖ మంత్రిగా పనిచేసిన ఆజాద్ మౌలానా ఎంతో పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్నారని ఆమె కొని ఆడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి. పద్మ, ఐసిడిఎస్ సిడిపిఓ కే ఉమా, కార్యాలయ సూపర్డెంట్ ఎం రమేష్, పలువురు పంచాయతీ సర్పంచులు , కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.తి వేడుకలను బుధవారం కారేపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా జరుపుకున్నారు. ఆజాద్ చిత్రపటానికి ఐసిడిఎస్ పిడి,మండల స్పెషల్ ఆఫీసర్ ఏ ప్రమీల పూలమాలలు వేసి నివాళులర్పించారు. సందర్భంగా మాట్లాడుతూ దేశ తొలి విద్యాశాఖ మంత్రిగా పనిచేసిన ఆజాద్ మౌలానా ఎంతో పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్నారని ఆమె కొని ఆడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి. పద్మ, ఐసిడిఎస్ సిడిపిఓ కే ఉమా, కార్యాలయ సూపర్డెంట్ ఎం రమేష్, పలువురు పంచాయతీ సర్పంచులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మండలంలో 22కోట్లకు పైగా రైతు భరోసా పంపిణీ ఏవో.

- సమీక్ష సమావేశంలో వివిధ శాఖల నివేదికలు వెల్లడి.

కారేపల్లి నవంబర్11 మీ వార్త ప్రతినిధి:



సింగరేణి మండలంలో ఖరీఫ్ సీజన్లో రైతు భరోసా కింద సుమారు 22 కోట్ల రూపాయలకు పైగా రైతుల ఖాతాలో జమ చేసిన మండల వ్యవసాయ అధికారి బట్టు అశోక్ కుమార్ అన్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం వివిధ శాఖలకు సంబంధించి ఎంపీడీవో బానోతు పద్మ పర్యవేక్షణలో మండల ప్రత్యేక అధికారి ఆలేటి ప్రమీల అధ్యక్షతన నిర్వహించారు. వ్యవసాయ శాఖ సంబంధించి ఏవో మాట్లాడుతూ మండలంలో 14348 మంది రైతుల ఖాతాల్లో ఖరీఫ్ సీజన్ కు సంబంధించి 22 కోట్లకు పైగా పైకాన్ని రైతు భరోసా కింద జమ చేసినట్లు తెలిపారు. ఏలినివో ప్రభావం తీవ్రంగా ఉన్నందున రైతులు రవి సీజన్లో వరి సాగు చేయవద్దని పెసర జొన్న మినుము బొబ్బెర పంటలు సాగు చేయాలని సూచించారు. రైతులకు అందుబాటులో పెసర విత్తనాలు 50 సైతం సబ్సిడీపై అందజేస్తున్నట్లు తెలిపారు. ఏపిఎం మాట్లాడుతూ డ్వాక్రా గ్రూప్ సభ్యుల కు పంపిణీ చేసేందుకు ఎలక్ట్రికల్ ఆటోలు సిద్ధంగా ఉన్నాయని అర్హులైన వారికి అందజేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వివిధ శాఖలకు చెందిన అధికారులు తమ తమ శాఖల పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, ఇప్పటివరకు సాధించిన ప్రగతికి సంబంధించిన నివేదికలను సమావేశంలో చదివి వినిపించారు. ఆయా శాఖల వారీగా పనుల పురోగతిని సమీక్షిస్తూ, ప్రజలకు ప్రభుత్వ పథకాలు సమర్థవంతంగా అందేలా సమన్వయంతో పనిచేయాలని సమావేశంలో చర్చించారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలు, అభివృద్ధి పనుల అమలుపై కూడా సమీక్షించారు.ఈ సమావేశంలో తహసీల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లు, ఎంపీడీవో బానోతు పద్మతో పాటు మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

మానసిక వికలాంగుల పిల్లలతో నాన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ.

- చిన్నారులకు పండ్లు, క్రాకర్స్ పంపిణీ.

ఖమ్మం నవంబర్ 11 మీ వార్త ప్రతినిధి:



ఖమ్మం లో పండుగలు అంటే కేవలం మన కుటుంబాలతో ఆనందంగా జరుపుకోవడమే కాదు ఆ ఆనందాన్ని నలుగురితో పంచుకోవడమే నిజమైన పండుగ అనే గొప్ప సందేశంతో నాన్న ఫౌండేషన్ ఖమ్మం ఆధ్వర్యంలో దీపావళి



పండుగను మానసిక వికలాంగుల చిన్నారుల మధ్య ఆనందోత్సాహాల నడుమ నిర్వహించారు.ఈ సందర్భంగా చిన్నారులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతేకాకుండా దీపావళి పండుగను సంతోషంగా జరుపుకునేందుకు పిల్లలకు పండ్లు, క్రాకర్స్ అందజేశారు. చిన్నారుల ముఖాల్లో చిరునవ్వులు చూడటం, వారితో కలిసి పండుగ ఆనందాన్ని పంచుకోవడం తమకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు.సమాజంలో ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలను ప్రేమతో ఆదరించడం, వారికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. కేవలం పండుగలకే పరిమితం కాకుండా నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, ఆపదలో ఉన్నవారికి సహాయం అందించడం నాన్న ఫౌండేషన్ ప్రధాన లక్ష్యమని తెలిపారు.మానవత్వం, సేవాభావం, దాతృత్వం అనే ఆశయాలతో ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతున్నందుకు ఎంతో ఆనందంగా ఉందని నాన్న ఫౌండేషన్ డైరెక్టర్ అండ్ చైర్మన్ గోళ్ల నిరంజన్ మాధవి తెలిపారు.సేవే లక్ష్యం, మానవత్వమే మార్గం ప్రతి ఒక్కరి ముఖంలో చిరునవ్వే మా సంతోషం అనే స్ఫూర్తితో నాన్న ఫౌండేషన్ తన సేవా ప్రస్థానాన్ని కొనసాగిస్తోంది. సంప్రదించవలసిన ఫోన్ నంబర్లు: 79954 57020, 98486 76570.

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడిని పరామర్శించిన ఎమ్మెల్యే జారే.

దమ్మపేట నవంబర్ 11 మీ వార్త ఆర్ సి వనమాల శ్రీనివాసరావు:



దమ్మపేట మండలం మొద్దులగూడెం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు దొడ్డా భాస్కర్ రావు ఆరోగ్య సమస్యతో హైదరాబాద్ లో ప్రయివేట్ హాస్పిటల్ నందు ట్రీట్మెంట్ పొంది విశ్రాంతి తీసుకుంటున్న వారిని పరామర్శించి మనోధైర్యం కల్పించిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ.

విద్య లేనిదే దేశ పురోగతి సాధ్యం కాదు.

- విద్యార్థులు జ్ఞానంతో పాటు సేవాభావం, క్రమశిక్షణను అలవర్చుకోవాలి.

- జిల్లా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఎన్.శ్రీనివాసరావు.

నేలకొండపల్లి నవంబర్ 11 మీ వార్త ఆర్ సి:



నేలకొండపల్లి విద్య లేనిదే ఏ దేశం కూడా సమగ్ర అభివృద్ధి, పురోగతిని సాధించలేదని జిల్లా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఎన్. శ్రీనివాసరావు అన్నారు.విద్య వ్యక్తి జీవితంలో వెలుగులు నింపడమే కాకుండా సమాజంలో మార్పునకు,దేశ అభివృద్ధికి పునాది వేస్తుందని పేర్కొన్నారు. బుధవారం నేలకొండపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో జాతీయ విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి, భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి డాక్టర్ శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వాతంత్ర్యానంతరం దేశంలో విద్యావ్యవస్థ అభివృద్ధికి మౌలానా అబుల్ కలాం ఆజాద్ చేసిన కృషి ఎంతో గొప్పదని కొనియాడారు. ప్రతి ఒక్కరికీ విద్య అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో ఆయన చేసిన కృషి నేటి తరానికి ఆదర్శప్రాయమని అన్నారు. విద్య ద్వారానే అజ్ఞానం, పేదరికం,సామాజిక అసమానతలను అధిగమించి సమాజంలో సమానత్వాన్ని సాధించవచ్చని తెలిపారు.ఆజాద్ ఆశయాలను, విద్యాభివృద్ధి కోసం ఆయన చేసిన సేవలను విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకుని ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలని సూచించారు.

విద్యార్థి దశ ఎంతో విలువైనదని,ఈ సమయంలో కష్టపడి చదువుకోవడంతో పాటు మంచి అలవాట్లను అలవర్చుకోవాలని హితవు పలికారు. కేవలం పరీక్షల్లో అధిక మార్కులు సాధించడమే విద్య లక్ష్యం కాదని, నేర్చుకున్న జ్ఞానాన్ని జీవితంలో ఆచరిస్తూ మంచి వ్యక్తిత్వాన్ని, మానవతా విలువలను పెంపొందించు కోవడమే నిజమైన విద్య అని వివరించారు. చదువుతో పాటు సేవాభావం,క్రమశిక్షణ, సమయపాలన, సామాజిక బాధ్యతను అలవర్చుకోవాలని అన్నారు. ఎన్ఎస్ఎస్ కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, సేవా దృక్పథం, సమాజం పట్ల బాధ్యత పెంపొందుతాయని పేర్కొన్నారు.గ్రామాల్లో పారిశుధ్యం, పర్యావరణ పరిరక్షణ, ఆరోగ్య అవగాహన, సామాజిక చైతన్యం వంటి కార్యక్రమాల్లో విద్యార్థులు చురుకుగా పాల్గొని ప్రజలకు ఉపయోగపడాలని పిలుపునిచ్చారు. సమాజానికి సేవ చేయడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని సూచించారు. ప్రస్తుత ఆధునిక కాలంలో సాంకేతిక పరిజ్ఞానం ఎంతో అభివృద్ధి చెందుతోందని, విద్యార్థులు దానిని తమ విజ్ఞానాన్ని పెంపొందించుకునేందుకు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అదే సమయంలో మొబైల్ ఫోన్లకు,సామాజిక మాధ్యమాలకు బానిసలు కాకుండా సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతిరోజూ పుస్తక పఠనానికి కొంత సమయం కేటాయించి, కొత్త విషయాలను తెలుసుకుంటూ నిరంతరం జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని అన్నారు.క్రమశిక్షణ, పట్టుదల,నిరంతర కృషితోనే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించగలమని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎల్.వెంకటేశ్వర్లు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కె. శ్రీనివాసరావు, కళాశాల అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

వాహన తనిఖీల్లో అంతర్రాష్ట్ర దొంగల ముఠా నిందితుడి అరెస్ట్.

- 54 తులాల వెండి, 13 తులాల బంగారు ఆభరణాలు స్వాధీనం.

నేలకొండపల్లి నవంబర్ 11 మీ వార్త ఆర్ సి:



వాహన తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులకు ఓ దొంగ చిక్కాడు. అనుమానాస్పదంగా బైక్‌పై వెళ్తున్న వ్యక్తిని పోలీసులు పట్టుకుని తనిఖీ చేయగా భారీగా బంగారు, వెండి ఆభరణాలు బయటపడ్డాయి.ఈ ఘటన నేలకొండపల్లి మండలం చెరువుమాదారం క్రాస్‌రోడ్డు వద్ద చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మంగళవారం మధ్యాహ్నం నేలకొండపల్లి ఎస్సై పి. శ్రీనివాసరెడ్డి తన సిబ్బందితో కలిసి చెరువుమాదారం క్రాస్‌రోడ్డు వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు.ఈ క్రమంలో చెరువుమాదారం వైపు నుంచి నలుపు రంగు పల్సర్ బైక్‌పై వస్తున్న వ్యక్తిని అనుమానంతో ఆపేందుకు ప్రయత్నించగా, అతడు భయపడి పారిపోయేందుకు యత్నించాడు.దీంతో పోలీసులు వెంబడించి పట్టుకున్నారు. అతని వద్ద ఉన్న నలుపు రంగు బ్యాగును తనిఖీ చేయగా దొంగతనాలకు ఉపయోగించే 6 ఎంఎం లివర్,ఐరన్ సుత్తితో పాటు 54 తులాల వెండి ఆభరణాలు, 13 తులాల బంగారు ఆభరణాలు,ఒక సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. విచారణలో నిందితుడు దారంగుల జితేందర్ (36)గా గుర్తించారు. నేలకొండపల్లిలో రెండు, తిరుమలాయ పాలెంలో ఒక దొంగతనానికి పాల్పడినట్లు అంగీకరించాడని పోలీసులు తెలిపారు. అలాగే గతంలో మధుర టౌన్‌లో రెండు, చిలకలలో ఒకటి,డోర్నకల్‌లో ఒక దొంగతనానికి పాల్పడినట్లు విచారణలో వెల్లడైందన్నారు. నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు కూసుమంచి సీఐ టి. సంజీవ్ తెలిపారు. ఈ సందర్భంగా నిందితుడిని పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన ఎస్సై పి. శ్రీనివాసరెడ్డితో పాటు ఏఎస్సై కోటేశ్వరరావు, హెడ్‌కానిస్టేబుల్ ఖాసిం, హనీఫ్, బ్లూకోట్ పీసీ శివలాల్, పెట్రోకార్ పీసీలు సతీష్, శ్రీనివాసరావులను సీఐ అభినందించారు.



పోగొట్టుకున్న బ్యాగును అప్పగించి నిజాయితీ చాటుకున్న వ్యక్తి.

మరోవైపు రోడ్డుపై దొరికిన హ్యాండ్‌బ్యాగును పోలీసుల సమక్షంలో బాధితురాలికి అప్పగించి ఓ వ్యక్తి నిజాయితీని చాటుకున్నాడు. చెరువుమాదారం పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న ఓ మహిళ మంగళవారం చెరువుమాదారం నుంచి నేలకొండపల్లికి వస్తుండగా మార్గమధ్యలో తన హ్యాండ్‌బ్యాగును పోగొట్టుకుంది. రాయగూడెంకు చెందిన బోయిన ఉమామహేశ్వరరావుకు ఆ బ్యాగు దొరకడంతో అందులో ఉన్న రెండు సెల్‌ఫోన్లతో సహా పోలీసుల సమక్షంలో బాధితురాలికి అప్పగించారు.అతని నిజాయితీని అభినందించిన కూసుమంచి సీఐ టి. సంజీవ్,నేలకొండపల్లి ఎస్సై పి.శ్రీనివాసరెడ్డి ప్రశంసించారు. ఎవరైనా విలువైన వస్తువులు,నగదు, సెల్‌ఫోన్లు పోగొట్టుకున్నప్పుడు అవి దొరికిన వ్యక్తులు పోలీస్‌స్టేషన్‌కు తీసుకువచ్చి బాధితులకు అందేలా సహకరించాలని, నిజాయితీని చాటుకోవాలని ఈ సందర్భంగా పోలీసులు సూచించారు.

వినియోగదారుల సమస్యల పరిష్కారమే లక్ష్యం

- సమస్యలుంటే ఆన్లైన్లో ఫిర్యాదు: చైర్మన్ మాధవరావు.

కారేపల్లి నవంబర్ 11 మీ వార్త ప్రతినిధి:



విద్యుత్ వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారము లక్ష్యంగా పరిష్కార వేదిక ఏర్పాటు చేశామని చైర్మన్ అండ్ మెంబర్ టెక్నికల్ కే మాధవరావు అన్నారు. సింగరేణి మండల పరిధిలోని చీమలపాడు విద్యుత్ సబ్ స్టేషన్ ప్రాంగణంలో బుధవారం తిమ్మారావుపేట సబ్ డివిజన్, వైరా డివిజన్, ఖమ్మం సర్కిల్ పరిధిలోని విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికను నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ వినియోగదారులకు అందుబాటులో ఉండేందుకు వీలుగా పరిష్కార వేదిక నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రధానంగా మూడు సమస్యలు మా దృష్టికి వచ్చాయని వాటిని పరిష్కరించనున్నట్లు తెలిపారు. ఏజెన్సీ ప్రాంతాల్లో అటవీ భూములకు సంబంధించి ఫారెస్ట్ అధికారులకు సమస్య విషయంలో త్వరలోనే ఎమ్మెల్యే ద్వారా సమావేశం ఏర్పాటు చేసి చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. కొంతమంది రైతులు మిడిల్ పోల్స్ కు సంబంధించి వారు తెలిపిన సమస్యను పరిష్కరిస్తామన్నారు. పది జిల్లాలలో 170 సమస్యలను గుర్తించామని వాటిని నెల 15 రోజుల్లో పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామాల నుండి వచ్చిన విద్యుత్ వినియోగదారులు తమ సమస్యలను సభ్యులు, అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, విద్యుత్ బిల్లుల్లో తలెత్తుతున్న సమస్యలు, మీటర్ల పనితీరు, కొత్త విద్యుత్ సర్వీసు కనెక్షన్లు, వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు, ఇతర విద్యుత్ సేవలకు సంబంధించిన సమస్యలపై వినతులు సమర్పించారు. వినియోగదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను సభ్యులు అడిగి తెలుసుకుని, సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు తగిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కె.మాధవరావు (చైర్మన్ అండ్ మెంబర్ టెక్నికల్), ఎస్.సత్యనారాయణ (ఫైనాన్స్ సభ్యుడు), ఎం.రామారావు (ఇండిపెండెంట్ సభ్యుడు), అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్ సాయన్న, ఏన్మూర్, తిమ్మారావుపేట అసిస్టెంట్ ఇంజనీర్ ఉమాకాంత్ చీమలపాడు అసిస్టెంట్ ఇంజనీర్ వెంకన్న కారేపల్లి అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీశైలం, సబ్ ఇంజనీర్లు ప్రీతి, సాయి శ్రీ, నాలుగు సెక్షన్లో విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



నల్లగొండలో జరిగే తెలంగాణ రైతు సంఘం ఏఐ , కె ఎస్ 36వ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి.

సత్తుపల్లి నవంబర్ 11 మీ వార్త టౌన్ రిపోర్ట్:



సత్తుపల్లిలో పలుచోట్ల మహాసభల ప్రచార ప్లెక్సీల ఏర్పాటు -- సిపిఎం రాష్ట్ర లికమిటీ సభ్యురాలు మాచర్ల భారతి పిలుపు

నల్లగొండలో జరిగే తెలంగాణ రైతు సంఘం, అఖిల భారత కిసాన్ సభ 36వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు మాచర్ల భారతి పిలుపునిచ్చారు. మహాసభల విజయాన్ని కాంక్షిస్తూ సత్తుపల్లి పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ప్రచార ప్లెక్సీలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాచర్ల భారతి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి, రైతుల హక్కుల సాధన కోసం భవిష్యత్తు పోరాట కార్యాచరణ రూపొందించేందుకు ఈ జాతీయ మహాసభలు వేదికగా నిలుస్తాయని అన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, కనీస మద్దతు ధరకు చట్టబద్ధమైన హామీ ఇవ్వాలని, రైతుల రుణాలు మాఫీ చేయాలని, వ్యవసాయ రంగాన్ని పరిరక్షించాలని ఆమె కోరారు. రైతాంగ సమస్యల పరిష్కారం కోసం రైతులందరూ ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. సత్తుపల్లి పట్టణ, మండల ప్రాంతాల్లోని రైతులు, వ్యవసాయ కార్మికులు, ప్రజాస్వామికవాదులు, రైతు సంఘం నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో భాగస్వాములై నల్లగొండలో జరిగే 36వ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని మాచర్ల భారతి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మోరంపూడి పాండురంగారావు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాస్ సిపిఎం సత్తుపల్లి పట్టణ కార్యదర్శి కొలిగపోగు సర్వేశ్వరరావు రైతు సంఘం డివిజన్ కార్యదర్శి రావుల రాజబాబు సిపిఎం రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు శీలం కరుణ, సత్తుపల్లి పట్టణ కమిటీ సభ్యులు చావా రమేష్ భాస్కర్ మాచర్ల గోపాల్, మరియు తదితరులు పాల్గొన్నారు.

సాగునీటి ప్రాజెక్టులకు మహర్దశ దిశగా అడుగులు.

- పెండింగ్ సమస్యల పరిష్కారానికి మంత్రి తుమ్మల ప్రత్యేక చొరవ.
- ఉత్తమ్‌కుమార్ రెడ్డితో కీలక భేటీ.
- ప్రాజెక్టుల అనుమతులు, నిర్మాణ పనుల వేగవంతానికి సాగునీటి శాఖ మంత్రి సానుకూల స్పందన.

ఖమ్మం నవంబర్ 11 మీ వార్త ప్రతినిధి:

సాగునీటి ప్రాజెక్టుల పెండింగ్ సమస్యలకు పరిష్కారం చూపడం.. అసంపూర్తి పనులను పూర్తి చేయడం కొత్త ప్రతిపాదనలకు అనుమతులు సాధించడం వరద ముప్పు నుంచి పట్టణాలు, గ్రామాలకు రక్షణ కల్పించడంతోపాటు చెరువులను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో సాగునీటి రంగానికి సంబంధించిన కీలక అంశాలపై రాష్ట్ర సాగునీటి, ఆయకట్టు అభివృద్ధి శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో సమావేశమై సమగ్రంగా చర్చించారు. రెండు జిల్లాలకు సంబంధించి మొత్తం 15 అంశాలను ఆయన దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని కోరారు.ప్రాజెక్టుల నిర్మాణంలో ఎదురవుతున్న అవరోధాలు, ప్రభుత్వ స్థాయిలో పెండింగ్‌లో ఉన్న అనుమతులు, నిధుల కేటాయింపులు, వరద రక్షణ పనులు, చెరువుల పునరుద్ధరణ తదితర అంశాలను మంత్రి వివరించారు. రైతులకు సాగునీటి సౌకర్యాలు మెరుగుపరచడంతోపాటు ఖమ్మం నగరానికి తాగునీటి భద్రత కల్పించడం, మున్నేరు వరద ముప్పును తగ్గించడం, చెరువులను అభివృద్ధి చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అత్యంత కీలకమైన సీతమ్మసాగర్ బహుళార్థ సాధక ప్రాజెక్టు పనులు ఎన్‌జీటీ కేసు కారణంగా నిలిచిపోయిన నేపథ్యంలో వాటిని తిరిగి ప్రారంభించేందుకు అవసరమైన చర్యలను మంత్రి తుమ్మల ప్రస్తావించారు. పర్యావరణ అనుమతుల సాధన కోసం ఎపిటిఆర్ఐ, హైదరాబాద్ ద్వారా ఈ నెల 9న పారివేశ్ పోర్టల్‌లో ప్రతిపాదనలు సమర్పించినట్లు వివరించారు. ఈఏసీ కన్వీనర్ వై.పి.సింగ్‌తో సంప్రదింపులు జరిపి పర్యావరణ అనుమతుల ప్రక్రియను వేగవంతం చేయాలని, అవసరమైన క్లియరెన్సులు సాధించి ప్రాజెక్టు పనుల పునఃప్రారంభానికి మార్గం సుగమం చేయాలని కోరారు.సీతారామ ఎత్తిపోతల పథకంలో భాగంగా చేపట్టిన జూలూరుపాడు టన్నెల్ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని మంత్రి సూచించారు. హెచ్‌ఈఎస్ ఇన్‌ఫ్రా సంస్థ ఆధ్వర్యంలో కొనసాగుతున్న పనులను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇదే పథకంలోని ప్యాకేజీ-11 పరిధిలో పంప్‌హౌస్-4 నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నాయని వివరిస్తూ, వాటిని నిర్దేశిత సమయంలోగా పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. అశ్వారావుపేట నుంచి దబ్బతోగు, ఆసుపాక గ్రామాల్లోని చిన్న నీటిపారుదల చెరువులకు నీరందించే వెంకమ్మ చెరువు వరద ప్రవాహ కాలువ నిర్మాణ ప్రతిపాదనలపై చర్చించారు. ఈ పనులకు రాష్ట్రస్థాయి స్టాండింగ్ కమిటీ మే 11న ఆమోదం తెలిపిందని, సెప్టెంబరు 10న ప్రభుత్వానికి పంపిన ఫైలు పెండింగ్‌లో ఉందని వివరించారు. సంబంధిత ప్రతిపాదనలకు త్వరగా ఆమోదం మంజూరు చేసి పనులు చేపట్టాలని సూచించారు. మరేళ్లపాడు ఎత్తిపోతల పథకానికి సంబంధించి గ్రావిటీ కాలువలు, డిస్ట్రిబ్యూటరీ నెట్‌వర్క్ ప్రతిపాదనలు ప్రస్తుతం ఇంజనీర్-ఇన్-చీఫ్ స్థాయిలో పరిశీలనలో ఉన్నాయని తెలిపారు. వీటిని త్వరగా ముందుకు తీసుకెళ్లడంతోపాటు కేంద్ర ప్రభుత్వ ఎంసీఏడీ పథకంలో ఈ ప్రాజెక్టును చేర్చేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.బూర్గంపాడు మండలం వేపలగూడెం పరిధిలోని దోమలవాగు చిన్న నీటిపారుదల చెరువు సామర్థ్యాన్ని 0.48 టీఎంసీలకు పెంచేందుకు రూపొందించిన ప్రతిపాదనలను మంత్రి ప్రస్తావించారు. ప్రభుత్వ స్థాయిలో పరిశీలనలో ఉన్న ఈ ప్రతిపాదనలకు త్వరగా అనుమతులు మంజూరు చేయాలని కోరారు.మురసు తుఫాన్ నేపథ్యంలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా కొట్టుకపోయిన మల్లెపూల వాగు కట్టలకు వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని, భారీ వరదల నేపథ్యంలో భేతుపల్లి ప్రాజెక్టుకు నీరందించే మల్లెపులవాగుకు శాశ్వత ప్రాతిపదికన రక్షణ కల్పించాల్సిన అవసరాన్ని మంత్రి వివరించారు. భవిష్యత్తులో వరదల కారణంగా నష్టం వాటిల్లకుండా అవసరమైన రక్షణ పనులు చేపట్టాలని కోరారు. భేతుపల్లి పెద్ద చెరువు సామర్థ్యాన్ని పెంచేందుకు రూపొందించాల్సిన ప్రతిపాదనలను పరిశీలించి తదుపరి చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.ఖమ్మం నియోజకవర్గంలోనూ సాగునీటి, వరద నివారణ, చెరువుల అభివృద్ధికి సంబంధించి నాలుగు కీలక ప్రతిపాదనలను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సాగునీటి శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా మున్నేరు వరదల నుంచి పరివాహక ప్రాంతాలకు రక్షణ కల్పించాలని,మున్నేరు నదికి వరదలు వచ్చిన ప్రతిసారీ పరివాహక ప్రాంతాలు, నివాస ప్రాంతాలు ముంపు ముప్పును ఎదుర్కొంటున్న నేపథ్యంలో ధంసలాపురం వరకు రక్షణ గోడ నిర్మాణం చేపట్టాలని మంత్రి కోరారు. నదికి ఇరువైపులా వరద ప్రవాహాన్ని దృష్టిలో ఉంచుకొని అవసరమైన రక్షణ చర్యలు చేపడితే భవిష్యత్తులో వరదల వల్ల ప్రజలు, ఆస్తులకు కలిగే నష్టాన్ని తగ్గించే అవకాశం ఉంటుందని వివరించారు. ఈ మేరకు రక్షణ గోడ నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదనలను పరిశీలించి ఆమోదం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. టేకులపల్లి బైపాస్ రోడ్డు సమీపంలో ఎన్ఎస్పీ కుడి ప్రధాన కాలువకు ఆర్‌టీ సైడ్ గైడ్‌వాల్ నిర్మాణానికి అనుమతి మంజూరు చేయాలని మంత్రి తుమ్మల కోరారు. కాలువ పరిసరాల్లో నీటి ప్రవాహానికి అనుగుణంగా అవసరమైన రక్షణ ఏర్పాట్లు చేపట్టేందుకు ఈ గోడ నిర్మాణం చేపట్టాల్సిన ఆవశ్యకతను వివరించారు. ప్రతిపాదనను పరిశీలించి నిర్మాణానికి అనుమతి మంజూరు చేయాలని కోరారు.ఖమ్మం నియోజకవర్గంలోని ధంసలాపురం పెద్దచెరువు, ఖానాపురం ఊరచెరువుతోపాటు ఇతర చెరువుల పునరుద్ధరణ, సుందరీకరణ పనులు చేపట్టాలని మంత్రి ప్రతిపాదించారు. చెరువుల్లో పూడిక తొలగింపు, నీటి నిల్వ సామర్థ్యం పెంపు, పరిసరాల అభివృద్ధి వంటి పనులతో వాటిని మరింత వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో చెరువుల పరిరక్షణతోపాటు వాటి అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక రూపొందించాలని కోరారు.ఖమ్మం నగర తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని లకారం చెరువును నింపేందుకు టేకులపల్లి వద్ద రెగ్యులేటర్ నిర్మాణానికి రూ. 8 కోట్ల నిధులు మంజూరు చేయాలని మంత్రి తుమ్మల కోరారు. ఈ రెగ్యులేటర్ ద్వారా అవసరమైన నీటిని లకారం చెరువుకు మళ్లించి, నగర తాగునీటి అవసరాలకు భరోసా కల్పించేలా చర్యలు తీసుకోవాలని వివరించారు. ఈ ప్రతిపాదనకు ఆమోదం లభిస్తే ఖమ్మం నగర నీటి వనరుల బలోపేతానికి దోహదపడుతుందని పేర్కొన్నారు.భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలకు సంబంధించి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రస్తావించిన 15 కీలక అంశాలపై సాగునీటి శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సానుకూలంగా స్పందించారు. ఆయా ప్రాజెక్టులకు సంబంధించిన పెండింగ్ సమస్యలు, అనుమతులు, ప్రతిపాదనలు, నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకొని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, చెరువుల పునరుద్ధరణ, వరద రక్షణ పనులు, తాగునీటి వనరుల బలోపేతం వంటి అంశాలపై మంత్రి తుమ్మల చూపుతున్న చొరవతో రెండు జిల్లాల్లో సాగునీటి రంగానికి కొత్త ఊపు వచ్చే అవకాశం ఉంది. పెండింగ్‌లో ఉన్న ప్రతిపాదనలకు ఆమోదం లభించి పనులు కార్యరూపం దాల్చితే రైతులకు సాగునీటి వసతులు మెరుగుపడటంతోపాటు ఖమ్మం నగర తాగునీటి అవసరాలకు మరింత భద్రత లభించనుంది. వరద ముప్పు నుంచి ప్రజలకు రక్షణ కల్పించడంతోపాటు చెరువుల అభివృద్ధికి కూడా మార్గం సుగమం కానుంది.





బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా జాతీయ విద్యా దినోత్సవ వేడుకలు.

- ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్‌కు ఘన నివాళులు.

ఖమ్మం నవంబర్ 11 మీ వార్త ప్రతినిధి:

బోనకల్ లో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో భారతదేశ తొలి కేంద్ర విద్యాశాఖ మంత్రి, స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రముఖ విద్యావేత్త మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకొని జాతీయ విద్యా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి లింగంనేని నళినిశ్రీ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కళాశాల సిబ్బంది, అధ్యాపకులు మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ప్రిన్సిపాల్ శ్రీమతి నళినిశ్రీ మాట్లాడుతూ, భారతదేశ విద్యారంగ అభివృద్ధికి మౌలానా అబుల్ కలాం ఆజాద్ విశేష కృషి చేసిన మహనీయుడని కొనియాడారు. స్వతంత్ర భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రిగా దేశ విద్యావ్యవస్థ పటిష్టతకు బలమైన పునాదులు వేశారని తెలిపారు. విద్య అనేది కేవలం ఉద్యోగ సాధనకే పరిమితం కాకుండా వ్యక్తిత్వ వికాసానికి, సమాజ అభివృద్ధికి, దేశ పురోగతికి దోహదపడే శక్తివంతమైన సాధనమని పేర్కొన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ, నైతిక విలువలు, సామాజిక బాధ్యతను అలవర్చుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ ఎ. మోహన్, అధ్యాపకులు జోనతాన్ బాబు, లక్ష్మీకాంతం, పద్మావతి, రామకృష్ణ, రమేష్, రాజేంద్ర, ప్రియకుమార్ రెడ్డి, మురళీకృష్ణ, యశోద, శాంతిప్రియ, యూడీసీ మదర్ సాహెబ్, జశ్వంత్, బుజ్జమ్మ, అరుణ తదితరులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.





మద్దతు ధరకు తగ్గకుండా ధాన్యం కొనుగోలు చేయాలి.

- జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్.

ఖమ్మం నవంబర్ 11 మీ వార్త ప్రతినిధి:

మద్దతు ధరకు తగ్గకుండా ధాన్యం కొనుగోలు చేయాలని జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్ వ్యాపారులు, రైస్ మిల్లర్లను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ ఆదేశాల మేరకు సత్తుపల్లి, తల్లాడ, కల్లూరు మండలాలకు చెందిన ధాన్యం వ్యాపారులు, రైస్ మిల్లర్లతో సత్తుపల్లి మిల్ పాయింట్ వద్ద జిల్లా పౌర సరఫరాల అధికారి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పౌర సరఫరాల అధికారి మాట్లాడుతూ, రైతుల వద్ద నుంచి ధాన్యం కొనుగోలు చేసేటప్పుడు ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధరకు ఏమాత్రం తగ్గకుండా చెల్లించాలని స్పష్టం చేశారు. సన్నరకం ధాన్యానికి క్వింటాలుకు ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర రూ. 2,481 తో పాటు, ప్రభుత్వం అందించే బోనస్ రూ. 500 కలిపి మొత్తం రూ. 2,981 చెల్లించాలన్నారు. దొడ్డురకం ధాన్యానికి క్వింటాలుకు కనీస మద్దతు ధర రూ. 2,461 చెల్లించాలనీ తెలిపారు. కనీస మద్దతు ధర కంటే తక్కువ ధరకు ధాన్యాన్ని కొనుగోలు చేయరాదని, వీలైతే రైతులకు అండగా నిలుస్తూ మద్దతు ధర కంటే ఎక్కువ ధర చెల్లించి ధాన్యం కొనుగోలు చేయాలని వ్యాపారులు, మిల్లర్లకు సూచించారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి రైతులను నష్టపరిచే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా పౌరసరఫరాల అధికారి హెచ్చరించారు. రైతులు కూడా తమ ధాన్యాన్ని కనీస మద్దతు ధర లేదా అంతకంటే ఎక్కువ చెల్లించే వ్యాపారులకే విక్రయించాలని విజ్ఞప్తి చేశారు.



కలవలనాగారంలో 700 లీటర్ల పులియపెట్టిన బెల్లం పానకం ధ్వంసం.

కరకగూడెం నవంబర్ 11 మీ వార్త ప్రతినిధి:



కరకగూడెం మండలం కలవలనాగారం గ్రామంలో మణుగూరు ఎక్సైజ్ పోలీసులు దాడులు నిర్వహించామని మణుగూరు ఎక్సైజ్ సీఐ నాగేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా కల్వల నాగారం వాగు ఒడ్డున అక్రమంగా పులియపెట్టిన 700 లీటర్ల బెల్లం పానకాన్ని గుర్తించి, స్వాధీనం చేసుకుని అక్కడికక్కడే ధ్వంసం చేశారు. అక్రమంగా పులియపెట్టిన బెల్లం పానకాన్ని తయారు చేయడం, నిల్వ చేయడం లేదా విక్రయించడం వంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని ఎక్సైజ్ అధికారులు హెచ్చరించారు. అక్రమ మద్యం తయారీపై నిరంతరం నిఘా కొనసాగిస్తూ, అక్రమ కార్యకలాపాలను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ దాడుల్లో మణుగూరు ఎస్సై విజయభాస్కర్,శిక్షణ ఎస్సై వేణు, సిబ్బంది నాగరాజు,రామకృష్ణ, రమేశ్ వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

నాటుసారా విక్రయిస్తే కఠిన చర్యలు: ఎక్సైజ్ సీఐ నాగేశ్వరరావు.

నాటుసారాయి తయారీ, రవాణా, విక్రయాలకు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు ఉంటాయని మరియు నాటుసారా తయారీ కి అవసరమయ్యే ముడి సరకులు అమ్మేవారిపైనా ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు.

పొంగులేటి క్యాంపు ఆఫీస్ ఇంచార్జి తుంబూరు దయాకర్ రెడ్డి కి చిత్తారు వారి వివాహ ఆహ్వానం.

- ప్రముఖులను ఆహ్వానించిన చిత్తారు సింహాద్రి యాదవ్, మేకల మల్లిబాబు యాదవ్.





కామేపల్లి నవంబర్ 11 మీ వార్త ప్రతినిధి:

అఖిల భారత యాదవ మహాసభ జిల్లా యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్- మాధవి ల కూతురు జోషిత -గురునాథ్ వివాహం ఈనెల 15 న బోనకల్ రోడ్డు లోని లక్ష్మీ ఫంక్షన్ హాల్ లో జరుగునున్న సందర్భంగా అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ తో కూడి చిత్తారు సింహాద్రి యాదవ్ తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ ఆఫీస్ ఇంచార్జి దయాకర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్,మాజీ ఎమ్మెల్యే బానోత్ చంద్రావతి, ప్రముఖ వైద్యులు, రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్, శ్రీరక్ష హాస్పిటల్ అధినేత గోంగూర వెంకటేశ్వరరావు,సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్,టిఆర్ఎస్ జిల్లా నాయకులు పగడాల నాగరాజు, సిపిఎం రాష్ట్ర నాయకులు, పోతినేని సుదర్శన్,జిల్లా నాయకులు నున్నా నాగేశ్వరావు, సిపిఐ రాష్ట్ర నాయకులు భాగం హేమంతరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, తదితర ప్రముఖులకు వివాహ ఆహ్వాన శుభలేఖలు అందించారు. ఈ కార్యక్రమంలో యాదవసంఘం నాయకులు తెల్లబోయిన రమణ యాదవ్, బండారు ప్రభాకర్, పొట్లపల్లి సాయి కృష్ణ, తుప్పాతి రవి తదితరులు పాల్గొన్నారు.

కామేపల్లి లో అయ్యప్ప దీక్ష స్వాములకు మహా అన్న ప్రసాదం.

- సాయిబాబా మందిరంలో ప్రారంభించిన ఆద్య హాస్పిటల్ అధినేత డాక్టర్ నారగాని రాంప్రసాద్ స్వామి.

కామేపల్లి నవంబర్ 11 మీ వార్త ప్రతినిధి:



కామేపల్లి షిరిడి సాయిబాబా మందిరంలో ఏర్పాటు చేసిన అయ్యప్ప దీక్ష స్వాములకు అన్నప్రసాద కార్యక్రమాన్ని ఖమ్మం ఆద్య హాస్పిటల్ అధినేత డాక్టర్ నారగాని రాంప్రసాద్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత గ్రామంలో దీక్ష స్వాములు నగర సంకీర్తన చేసిన అనంతరం ప్రత్యేక పూజలు,పడిపూజ నిర్వహించారు.దీక్ష స్వాములు ఆచరించవలసిన పద్ధతులను క్రమశిక్షణకు దైవచింతన ఆధ్యాత్మిక భావన కలిగి ఉండే విధానాన్ని శర్మ గురు స్వామి దీక్షాపరులకు వివరించారు.అనంతరం సుమారు 200 మంది దీక్ష స్వాములకు అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప ట్రస్ట్ అధ్యక్షులు మొండ్రు పుల్లయ్య గురుస్వామి, ఆరుద్ర బ్రహ్మం గురుస్వామి, భారతమ్మ,హనుమంతు గురుస్వామి,బిక్షం, గుని గంటి వెంకటేశ్వర్లు,జనార్ధన్ గురుస్వామి,స్థానికులు కట్ట కిషోర్, అంతోటి అచ్చయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

కామేపల్లి మండలం లోని అయ్యప్ప దీక్షా స్వాముల కు ఉచిత వైద్య సేవలు.

- డాక్టర్ నారగాని రాంప్రసాద్ స్వామి.

కామేపల్లి నవంబర్ 11 మీ వార్త ప్రతినిధి:



కామేపల్లి మండల పరిధిలోని గ్రామాల్లో 41 రోజులు దీక్షలో ఉన్న అయ్యప్ప స్వాములకు వారి కుటుంబ సభ్యులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహిస్తానని ఖమ్మం ఆద్య హాస్పిటల్ అధినేత డాక్టర్ నారగాని రాంప్రసాద్ స్వామి బుధవారం తెలిపారు. కామేపల్లి షిరిడి సాయిబాబా మందిరంలో అన్నదాన కార్యక్రమంలో, నూతనంగా నిర్మిస్తున్న హరిహర గురు క్షేత్రాన్ని సందర్శించిన అనంతరం ఆయన మాట్లాడుతూ 41 రోజులపాటు దీక్షలో ఉన్న అయ్యప్ప స్వాములకు వారి కుటుంబ సభ్యులకు తమ వైద్యశాల తరపున ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు.వాటిని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా అయ్యప్ప స్వాములకు,వారి కుటుంబ సభ్యులకు ఆయన విజ్ఞప్తి చేశారు.

కొరడిసెలగూడెం లో కార్డాన్ అండ్ సెర్చ్ ఆపరేషన్.

దమ్మపేట నవంబర్ 11 మీ వార్త ఆర్ సి వనమాల శ్రీనివాసరావు:



బుధవారం తెల్లవారుజామున, దమ్మపేట పి.ఎస్ పరిధిలోని అంకంపాలెం గ్రామం పరిధిలో గల కోడిసెల గూడెం గ్రామంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, పాల్వంచ సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ యొక్క సూచనల మేరకు,



అశ్వరావుపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో కార్డాన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో, అశ్వారావుపేట సి.ఐ హాజరైన గ్రామస్తులను ఉద్దేశించి మాదకద్రవ్యాల దుర్వినియోగం, ముఖ్యంగా గంజాయి సేవించడం ఉ అక్రమ రవాణా, రోడ్డు భద్రత, సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో (4) ద్విచక్ర వాహనాలకు జరిమానాలు విధించబడ్డాయి. మొత్తం 52 ఇళ్లు తనిఖీ చేయబడ్డాయి, 33 బైకులు, 04 ప్యాసింజర్ ఆటో, 01 ట్రాక్టర్ వాహనం యొక్క పత్రాలు తనిఖీ చేయబడ్డాయి. కార్యక్రమంలో దమ్మపేట ఎస్సై మరియు అశ్వారావుపేట ఎస్.ఐ సిబ్బంది పాల్గొన్నారు.

దానం లో కెల్లా అన్నదానం గొప్పది.

- కామేపల్లి భక్త మండలి అధ్యక్షులు గొట్టుపర్తి శివాజీ.
- హరిహర క్షేత్రంలో అయ్యప్పలకు నిత్యాన్నదానం ప్రారంభం.

కామేపల్లి నవంబర్ 11 మీ వార్త ప్రతినిధి:



కామేపల్లి శ్రీ హరిహర గురుక్షేత్రంలో అయ్యప్ప దీక్ష స్వాములకు 41 రోజుల పాటు మహా అన్నదాన కార్యక్రమాన్ని భక్త మండలి అధ్యక్షులు గొట్టుపర్తి శివాజీ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్నదానం గొప్పదని దానిలో అయ్యప్ప దీక్ష స్వాములకు అన్న ప్రసాదం అందించడం ఉన్నతమైనదని ఆయన అన్నారు. అయ్యప్ప దీక్ష స్వాములు వివిధ వ్యాపకాల్లో పనిచేస్తూ సమయానికి బిక్ష లేకపోవడం జరుగుతుందని అలాంటి వారికి సౌకర్యం కోసం ఈ అన్నదానాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాకులు గొట్టుపర్తి రఘుకుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగం రామారావు స్వామి, తంగేళ్లపల్లి తిరుపతయ్య స్వామి, దమ్మాలపాటి శివాజీ,కేసగాని నాగయ్య, మోసం యుగంధర్, డాక్టర్ పూజల శివకృష్ణ, సతీష్, మనోజ్, నాగేష్, భుక్యా శ్రీనివాస్, అజ్మీర రాందాస్, భక్తులు, దాతలు బొట్లకుంట నరసింహారావు, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

మురసు తుఫాన్ నష్టంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి వినతి.

అశ్వారావుపేట నవంబర్ 11 మీ వార్త ఆర్ సి వనమాల శ్రీనివాసరావు:



అశ్వారావుపేట నియోజకవర్గంలో దెబ్బతిన్న రహదారులు ఇతర మౌలిక సదుపాయాల పునరుద్ధరణకు నిధులు కేటాయించాలని విజ్ఞప్తి హైదరాబాద్‌లోని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నివాసంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ముఖ్యమంత్రిని కలిశారు. ఈ సందర్భంగా ఇటీవల మురసు తుఫాన్ ప్రభావంతో అశ్వారావుపేట నియోజకవర్గంలోని అశ్వారావుపేట దమ్మపేట ములకలపల్లి మండలాల్లో భారీగా జరిగిన నష్టాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. భారీ వర్షాలు వరదల కారణంగా దెబ్బతిన్న రహదారులు వంతెనలు చెరువులు కాలువలు తదితర మౌలిక సదుపాయాలను పునరుద్ధరించేందుకు అవసరమైన నిధులు వెంటనే కేటాయించాలని కోరారు. తుఫాన్ కారణంగా నష్టపోయిన రైతులకు నియోజకవర్గ ప్రజలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలవాలని నష్ట నివారణ పునరుద్ధరణ పనులకు ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గం అభివృద్ధితో పాటు తుఫాన్ నష్టాన్ని భర్తీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు..

నేడు కామేపల్లి లో ఎమ్మెల్యే కోరం కనకయ్య చేతులు మీదుగా లబ్ధిదారులకు చేయూత పెన్షన్ల మంజూరు పత్రాలు పంపిణీ.

- ఎంపీడీవో ధరావత్ సోంలాల్.

కామేపల్లి, నవంబర్ 11 మీ వార్త ప్రతినిధి:



కామేపల్లి రైతు వేదికలో గురువారం ఉదయం 11 గంటలకు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య చేతుల మీదుగా ఎంపిక చేసిన లబ్ధిదారులకు చేయూత పెన్షన్ల మంజూరు పత్రాలను అందజేయడం జరుగుతుం దని ఎంపీడీవో ధరావత్ సోంలాల్, ఎంపీవో వివిఎస్ శాస్త్రి బుధవారం తెలిపారు .మండల పరిధిలోని 24 గ్రామ పంచాయతీలకు చెందిన లబ్ధిదారులకు పెన్షన్ల మంజూరు పత్రాలను అందజేయడం జరుగుతుం దని తెలిపారు.ఈ కార్యక్ర మంలో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ప్రజా ప్రతినిధులు,మండల అధికారులు,ఉద్యోగులు, లబ్ధిదారులు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి ని మర్యాదపూర్వకంగా కలిసిన ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ పవన్

మన మీ వార్త నవంబర్ 11 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.



హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయిని ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ ఎం.పవన్ బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందించారు.
హనుమకొండ లోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో డిసెంబర్ నెలలో జరుగునున్న ఖేలో ఇండియా యూత్ గేమ్స్ పర్యవేక్షణ నిమిత్తం ప్రభుత్వం నియమించగా జిల్లా కలెక్టర్ ను ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ పవన్ మర్యాద పూర్వకంగా కలవగా జిల్లా కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు.

మణుగూరు మండలంలో ఘనంగా ఎక్సలెంట్ స్పోర్ట్స్ -2026 వార్షిక క్రీడా పోటీలు.







- క్రీడా పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.

మణుగూరు నవంబర్ 11 మీ వార్త ప్రతినిధి:

మండలంలోని సి-టైప్ ఎక్సలెంట్ స్టార్ పాఠశాలలో బుధవారం ఎక్సలెంట్ స్పోర్ట్స్-2026 వార్షిక క్రీడా సంబరాలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. నవంబర్ 11 నుండి 13 వరకు మూడు రోజుల పాటు జరగనున్న ఈ క్రీడా వేడుకల ప్రారంభోత్సవ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడింది.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా విచ్చేసి క్రీడా పోటీలను ప్రారంభించారు. పినపాక నియోజకవర్గం శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు ప్రసంగం:

ఈ సందర్భంగా పినపాక నియోజకవర్గం శాసన సభ్యు పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ చదువుతో పాటు విద్యార్థుల్లో ఆటల క్రీడలు కూడా విద్యార్థి సర్వతోముఖాభివృద్ధికి ఎంతో దోహదపడతాయని అన్నారు. చదువుతో పాటు ఆటపాటల్లో రాణించడం ద్వారా మానసిక ఉల్లాసం, శారీరక దారుఢ్యం కలుగుతాయని పేర్కొన్నారు. విద్యార్థులు ఓటమిని చూసి కుంగిపోకుండా, గెలుపోటములను సమానంగా స్వీకరించాలని సూచించారు.సమాజంలో స్ఫూర్తిని రగిలించడానికి, క్రమశిక్షణతో ఉన్నత స్థాయికి ఎదగడానికి ఈ క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు.నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థులలో ఉన్న క్రీడా నైపుణ్యాలను వెలికితీస్తున్న పాఠశాల యాజమాన్యం కృషిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు.ఈ వేడుకల్లో పాఠశాల యాజమాన్యం వివిధ యాక్టివిటీస్, స్పోర్ట్స్ ఈవెంట్స్‌ను విద్యార్థులందరికీ అందుబాటులో ఉంచి, వారిలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాలను వెలికితీసేందుకు ఎక్సలెంట్ స్పోర్ట్స్-2026 వేదికగా దోహదపడుతుందని తెలిపారు.కేవలం పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా విద్యార్థులు క్రీడల ద్వారా నాయకత్వ లక్షణాలు, పట్టుదల వంటి విలువలను అలవర్చుకోవాలని సూచించారు. మూడురోజుల పాటు జరిగే ఈ పోటీలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనాలని ఆకాంక్షించారు.టార్చ్ రన్, మార్చ్ ఫాస్ట్ మరియు పరేడ్ విన్యాసాలు: ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన టార్చ్ రన్ అద్భుతమైన మార్చ్ ఫాస్ట్, సామూహిక పరేడ్ విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చిన్నారుల ప్రదర్శన సాంస్కృతిక స్ఫూర్తిని చాటింది. ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు ప్రజాప్రతినిధులు పాల్గొని విజయంతో చేశారు.

ఎర్రజెండా ఆశయాల కోసం జీవితాంతం పోరాడిన విప్లవ యోధుడు పగిడిపల్లి సర్వయ్య.

కామేపల్లి నవంబర్ 11 మీ వార్త ప్రతినిధి:

కామేపల్లి మండలం కొత్త లింగాల గ్రామానికి చెందిన సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ సీనియర్ నాయకులు, నిబద్ధత కలిగిన విప్లవ యోధుడు, ప్రజా కళాకారుడు పగిడిపల్లి సర్వయ్య (72) మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు అని ఆయన మృతి పట్ల పార్టీ నాయకులు, కార్యకర్తలు బుధవారం తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.సర్వయ్య భౌతికకాయంపై ఎర్రజెండా కప్పి పూలమాల వేసి సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి టి. ఝాన్సీ, పార్టీ డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్.వి.రాకేష్ విప్లవ జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చిన్నతనం నుంచే కమ్యూనిస్టు భావజాలానికి ఆకర్షితులైన సర్వయ్య, దోపిడీ, పీడన, అసమానతలు లేని సమాజ నిర్మాణమే లక్ష్యంగా తన జీవితాన్ని విప్లవోద్యమానికి అంకితం చేశారని తెలిపారు.అడవి ఆధారిత ప్రజా ఉద్యమాల్లో చురుకుగా పాల్గొంటూ పాలకవర్గాల అణచివేతలు, అరెస్టులు, జైలు నిర్బంధాలు, పోలీసు వేధింపులను ఎదుర్కొన్నప్పటికీ తన విప్లవ పంథాను వీడలేదని గుర్తుచేశారు.పాటను ప్రజా పోరాట ఆయుధంగా మలిచిన కళాకారుడు అన్నారు.సర్వయ్య ఒక గొప్ప విప్లవ ప్రజా కళాకారుడని, తన గళంతో వందలాది విప్లవ గీతాలు, ప్రజా పాటలు ఆలపిస్తూ కార్మికులు, కర్షకులు, పేదలు, అణగారిన వర్గాల్లో చైతన్యాన్ని రగిలించారని పేర్కొన్నారు.ప్రజల బాధలను,పోరాటాలను తన పాటల్లో ప్రతిబింబిస్తూ కళను ప్రజా విముక్తి ఉద్యమానికి సాధనంగా మలిచారని కొనియాడారు. కమ్యూనిస్టు ఉద్యమంలో పదవులు, వ్యక్తిగత ప్రయోజనాల కంటే ప్రజల విముక్తి, సామాజిక మార్పు, సమానత్వం కోసం నిరంతరం పనిచేసిన ఆయన జీవితం నేటి యువతకు, విప్లవకారులకు ఆదర్శమని అన్నారు. సర్వయ్య భౌతికంగా మన మధ్య లేకపోయినా ఆయన సాగించిన పోరాటాలు, ఆలపించిన విప్లవ గీతాలు, నమ్మిన కమ్యూనిస్టు సిద్ధాంతాలు ప్రజా ఉద్యమాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని తెలిపారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ దోపిడీ, పీడన, అన్యాయాలకు వ్యతిరేకంగా





ప్రజా పోరాటాలను బలోపేతం చేయడమే ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. సర్వయ్యకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. పగిడిపల్లి సర్వయ్య అమర్ రహే! విప్లవ వీరునికి ఎర్రజెండా నీడలో విప్లవ జోహార్లు అని సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ నాయకులు వడ్డే వెంకటేశ్వర్లు, వీరయ్య, రాజేష్, రాజు, దాసు తదితరులు నివాళులర్పించారు.

గోదావరి పుష్కరాల ఏర్పాట్ల పనులను వేగవంతం చేయాలి

- దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్.
- వచ్చే ఏప్రిల్ నాటికి గోదావరి పుష్కరాల పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నాం.
- విఐపి లకు భక్తులకు ఇబ్బందులు కలగకుండా వేరువేరుగా సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నాం.

భద్రాచలం నవంబర్ 11 మన మీ వార్త:

రానున్న గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని భద్రాచలంలోని గోదావరి నదీ తీర ప్రాంతాల్లో చేపడుతున్న ఘాట్ల అభివృద్ధి పనులు, ఆలయ పరిసరాల అభివృద్ధి మరియు ఇతర మౌలిక సదుపాయాల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ సంబంధిత శాఖల అధికారులకు ఆదేశించారు.

బుధవారం భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయ అభివృద్ధి పనులు, నూతన గోదావరి పుష్కర ఘాట్ నిర్మాణం పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి దేవాదాయశాఖ కమిషనర్ హనుమంతరావు, జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ తో కలిసి సబ్ కలెక్టర్ కార్యాలయంలోని చాంబర్లో సంబంధిత జిల్లా అధికారులు, వివిధ శాఖల ఇంజనీరింగ్ అధికారులు, కన్సల్టెంట్లు, ఆర్కిటెక్టులు, కాంట్రాక్టర్లు మరియు కమిటీ సభ్యులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో శాఖల వారీగా చేపట్టిన పనుల పురోగతి, ఇప్పటివరకు పూర్తయిన పనులు, ఇంకా చేపట్టాల్సిన పనులు, ఎదురవుతున్న సమస్యలు మరియు పనుల పూర్తి చేయడానికి అవసరమైన చర్యలపై సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దేశ విదేశాల నుండి భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుటకు అవకాశం దొరుకుతుందని తప్పనిసరిగా గోదావరి పుష్కరాలకు వచ్చే లక్షలాది మంది భక్తులకు సౌకర్యవంతమైన దర్శనం, సురక్షితమైన స్నానాలు, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక సదుపాయాలు, రహదారులు, తాగునీటి సరఫరా, విద్యుత్ సదుపాయాలు, పారిశుధ్యం, డ్రైనేజీ, వైద్య సదుపాయాలు, భద్రత, రవాణా, అగ్నిమాపక ఏర్పాట్లను సమన్వయంతో





చేయాలని, పనుల అమలులో ఎలాంటి జాప్యం జరగకుండా నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. అవసరమైన చోట శాఖల మధ్య సమన్వయం పెంపొందించుకుని, ఎదురయ్యే సమస్యలను తక్షణమే పరిష్కరించుకోవాలని తెలిపారు. గోదావరి పుష్కరాల నిర్వహణకు భద్రాచలాన్ని అన్ని విధాలుగా సిద్ధం చేసే లక్ష్యంతో అధికారులు సమష్టి బాధ్యతతో పనిచేసి, అభివృద్ధి పనులన్నింటినీ శ్రీరామనవమి నాటికి పూర్తి చేయాలని, శాఖల మధ్య ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే జిల్లా కలెక్టర్, సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకొని వచ్చి సమస్యలు పరిష్కరించుకోవాలని, పనులు మాత్రం ఆపవద్దని ఆమె అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో దామోదర్ రావు, ఆర్ అండ్ బి ఈ ఈ నాగేశ్వరరావు, డిపిఓ అనూష, ట్రాన్స్కో ఎస్సీ మహేందర్, డీఎంహెచ్ఓ తుకారం రాథోడ్, డి ఎ వో భగవాన్ రెడ్డి, తాసిల్దార్ రవికుమార్, భద్రాచలం సర్పంచ్ పూణేం కృష్ణ, వివిధ శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా పుష్కర వనం కోసం అనువైన స్థలం సేకరించాలని, విఐపి లకు భక్తులకు వేరువేరుగా పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేయాలని అలాగే భక్తుల కోసం డార్మెటరీలు సిద్ధం చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దేవస్థానం అభివృద్ధి పనులతో పాటు పుష్కర ఘాట్ పనులకు కలిపి 348 కోట్ల 59 లక్షలు నిధులు విడుదల చేసినందున అన్ని శాఖల అధికారులు తమకు కేటాయించిన పనులను నిర్దేశిత గడువులోగా నాణ్యతా ప్రమాణాలతో పూర్తి